# గాజుల అభినయ్ రాజ్ జ్ఞాపకార్థం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అల్పాహారం పంపిణీ

**మూడు రోజులుగా అన్నదాన కార్యక్రమాలు**

**అభినయ్ రాజ్ జ్ఞాపకాలను మర్చిపోలేక పోతున్నాం**

**తల్లిదండ్రులు లయన్ గాజుల రాజేష్ ఉషారాణి**

దేవరకొండ నీలగిరి వార్త

గాజుల అభినయ్ రాజు భౌతికంగా దూరమైన దేవరకొండ లయన్స్ క్లబ్ పట్టణ ప్రజల హృదయాలలో ప్రాణాలు ఉన్నంతవరకు చిరస్థాయిగా ఉండిపో తోడని అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ గుద్దేటి జంగయ్య అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆసుపత్రికి వచ్చే రోగులు అటెండర్స్కు 300 మందికి అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ గుద్దేటి జంగయ్య మాట్లాడుతూ గాజుల రాజేష్ ఉషారాణిల కుమారుడు గాజుల అభినయ్ రాజ్ జ్ఞాపకాలను తల్లిదండ్రులు నేటికీ మర్చిపోలేక పోతున్నారని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. పితృ వారోత్సవాల పిలుపులో భాగంగా గాజుల రాజేష్ ఉషా రాణి లు అన్నదానాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. వారి కుమారుడిని కూతురిని సైతం లయన్స్ క్లబ్లో సభ్యులుగా చేర్చిన ఘనత రాజేష్ దేనని అన్నారు ఇలాంటి కుటుంబ చాలా అరుదుగా ఉంటారని గాజుల అభినయ్ రాజ్ లయన్స్ క్లబ్ ఎన్నటికీ మర్చిపోదని ఆయన ఆత్మ శాంతి కోసం లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ మరిన్ని కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది గాజుల ఆంజనేయులు, గాజుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కాశిరెడ్డి రవీందర్ రెడ్డి, కోశాధికారి చిలుకూరి కాశీనాథ్, జోన్ చైర్మన్ గాజుల ఉషారాణి, సీనియర్ లయన్స్ గాజుల బుచ్చయ్య లకుమారపు మల్లయ్య, హరి వెంకటేశ్వరరావు, దినేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు





# ప్రియాంక గాంధీ సంఘటన్ ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షురాలుగా రామావత్ సరస్వతి నియామకం

దేవరకొండ నీలగిరి వార్త



నల్లగొండ జిల్లా మర్రిగూడ గ్రామానికి చెందిన రామావత్ సరస్వతి ప్రియాంక గాంధీ సంఘటన ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షురాలుగా నియామకం చేసినట్లు జాతీయ అధ్యక్షుడు కమల్జిత్ సింగ్ గురువారం ఆన్లైన్లో నియామకం చేశారు. మర్రిగూడ గ్రామానికి చెందిన విద్యావంతురాలు ఎన్ ఎస్ యు ఐ యువజన కాంగ్రెస్ లో చురుగ్గా పాల్గొంటూ మహిళల యొక్క సమస్యలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రియాంక గాంధీ ఆలోచన విధానాలను విస్తృత పరుస్తున్నారని ఆమె యొక్క నాయకత్వాన్ని గుర్తించి నల్లగొండ జిల్లా అధ్యక్షురాలుగా ప్రకటించడం జరిగిందని తెలిపారు.తనపై నమ్మకంతో అందజేసిన తన పదవికి పూర్తి న్యాయం చేస్తానని నల్గొండ జిల్లా వ్యాప్తంగా ప్రియాంక గాంధీ సంఘటన ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని రామావత్ సరస్వతి పేర్కొన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.బి రాథోడ్ కు కృతజ్ఞతలు తెలియజేసిన రామావత్ సరస్వతిలితన నియామకానికి సహకరించిన జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.బి రాథోడ్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు తనపై నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పజెప్పిన ఆయనకు మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.



# ప్రియాంక గాంధీ సంఘటన్ ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఆర్.బి రాథోడ్ నియామకం

**ఏకగ్రీవంగా నియామకం చేసిన జాతీయ అధ్యక్షుడు కమల్జిత్ సింగ్**

దేవరకొండ నీలగిరి వార్త

ప్రియాంక గాంధీ సంఘటన ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా దేవరకొండ పట్టణానికి చెందిన ఆర్.బి రాథోడ్ ను గురువారం న్యాయం చేసినట్లు జాతీయ అధ్యక్షుడు కమల్జిత్ సింగ్ ఒక ప్రకటనలో నియామక పత్రాన్ని ఆన్లైన్లో అందజేశారు. దేవరకొండ పట్టణానికి చెందిన ఆర్బీ రాథోడ్ విద్యార్థి దశ నుండి ఎన్ ఎస్ యు ఐ, యువజన కాంగ్రెస్ లో క్రియాశీలకంగా పని చేశారని ఆయన సేవలను గుర్తించి గత మూడు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రకటించామని తెలిపారు. మరిన్ని సేవలు అందించడం కోసం ఆయనను జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పచెప్పమని పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆర్బీ రాథోడ్ మాట్లాడుతూ తనను జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియామకం చేసిన కమల్జిత్ సింగ్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. తనపై నమ్మకంతో అందించిన పదవికి పూర్తి న్యాయం చేస్తానని తెలిపారు రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీల ఆదేశాలను ఆలోచనలను మరింత ముందుకు తీసుకెళ్ళేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆర్.బి రాథోడ్ కు కృతజ్ఞతలు తెలియజేసిన ప్రియాంక గాంధీ భారతదేశవ్యాప్తంగా ప్రియాంక గాంధీ సంఘటన్ ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ విధివిధానాలను దేశవ్యాప్తంగా మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ విభాగకు ప్రధాన కార్యదర్శిగా తెలంగాణకు చెందిన ఆర్ బి రాథోడ్ నియామకం పట్ల తాను హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆన్లైన్లో తెలిపారు.



# బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం: సూపర్వైజర్ పరిమి రజిని,

నీలగిరి వార్త / అక్టోబర్ 8/ నల్గొండ జిల్లా ప్రతినిధి : శంకర్

దామచర్ల ప్రాజెక్టు పరిధిలోగల వేములపల్లి మండలం ఆమనగల్లు 1 ు 2 అంగన్వాడి కేంద్రంలో 9వ పోషణ మాసం లో భాగంగా సిడిపిఓ ఆదేశానుసారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సందీప్,ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, సూపర్వైజర్ రజని మాట్లాడుతూ ప్రతిరోజు పోషకాహారము గల ఆహార పదార్థాలు చిరుధాన్యాలు, పప్పులు, కూరగాయలు, ఆకుకూరలు, పాలు, పండ్లు, గుడ్లు, చేపలు, ఖర్జూర, నువ్వులు మొదలగున్న ఆహార పదార్థాలు ప్రతిరోజు భోజనంలో ఉండేలా చూసుకోవాలని సమతుల ఆహారం తీసుకున్నట్లయితే రక్తహీనత ఉండదని తల్లులకు తెలియజేయడం జరిగింది. 1000 రోజులా ప్రాముఖ్యత గురించి తల్లులకు తెలియజేయడం జరిగింది. కిశోర బాలికలకు బాల్య వివాహాల పట్ల జరిగే నష్టాలను తెలియజేయడం జరిగింది. తల్లులకు అక్రమ దత్తత ఇవ్వకూడదని పిల్లల అమ్మకాలు జరపకూడదని భ్రూణ హత్యలు చేయకూడదని తల్లులకు అందుకు పడే శిక్షలు గురించి తెలియజేసి అందరితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ పిల్లల సందీప్ , ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ , హైస్కూల్ హెచ్ఎం యోగేశ్వర్ , ప్రైమరీ స్కూల్ హెచ్ఎం ఝాన్సీ ,ఉప సర్పంచ్ శాలం రాజు, వార్డు మెంబర్ షిరిడి గ్రామస్తులు కోలా సైదులు , మెరుగు జాన్ వెస్లీ ,అంగన్వాడీ టీచర్స్ అనిత, శాంతమ్మ, శారద, విజయమ్మ, ఆశా వర్కర్ అన్నపూర్ణ ,ఆయాలు సంధ్య, సరిత, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.



# శ్రీ సీతారామచంద్రస్వామి ఈఓ గా శరత్ చంద్ర బాధ్యతల స్వీకరణ

నీలగిరి వార్త,హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో నెలకొన్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ఈఓ గా పదేళ్లపాటు సేవలందించిన గుజ్జుల కొండారెడ్డి బదిలిపై కల్లేపల్లి ఈఓ గా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్టీలు, ప్రధాన అర్చకులు సిబ్బంది కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డిని ఘనంగా శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు. అనంతరం నూతన కార్యనిర్హ్వణాధికారిగా బాధ్యతలు స్వీకరించనున్న మరింగంటి శరత్ చంద్రకు ఆలయ ట్రస్టీలు,ప్రధాన అర్చకులు, సిబ్బంది ఘన స్వాగతం పలికి,శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా గుజ్జుల కొండారెడ్డి నుంచి నూతన ఈఓ మరింగంటి శరత్ చంద్ర బాధ్యతలు స్వీకరించారు. ఆలయ అభివృద్ధి,భక్తులకు మెరుగైన సేవలు అందించడంలో సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు,స్థానాచార్యులు ముడంబ రామకృష్ణమా చార్యులు, ముండుంబ జగన్నాథాచార్యులు, శ్రీనివాసా చార్యులు, అర్చకులు భాస్కరాచార్యులు, మురళి కృష్ణమాచా ర్యులు, బూరుగడ్డ ఆలయ కార్యనిర్వహణాధికారి లక్ష్మణరావు, లింగగిరి ఆలయ కార్యనిర్వహణాధికారి కొండారెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.





# దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం

**ఆహ్వాన పత్రిక ఆవిష్కరించిన దేవస్థానం పాలకవర్గం**

గట్టుప్పల్ , నీ దగ్గర వార్తా ప్రతినిధి, అక్టోబర్ 08:

గట్టుప్పల్ మండల కేంద్రంలోని శివభక్త మార్కండేయ స్వామి దేవాలయంలో ఈ నెల 11 నుంచి నిర్వహించనున్న దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను దేవస్థానం పాలకవర్గ సభ్యులు గురువారం ఆవిష్కరించారు. తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించనున్నట్లు దేవస్థానం అధ్యక్షులు అవ్వారి శ్రీనివాస్ తెలిపారు.నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై దుర్గామాత ఆశీస్సులు పొందాలని కోరారు.కార్యక్రమంలో దేవాలయ గౌరవాధ్యక్షులు జెల్ల షణ్ముఖి,సర్పంచ్ నామని జగన్నాథం, పురోహితులు శివానందం, పవన్ శర్మ, చేరుపల్లి చంద్రమౌళి, నామని వెంకటేశం, నామని బుచ్చయ్య, చేరుపల్లి సత్తయ్య, జెల్ల ఆంజయ్య, పూజారి చేరుపల్లి లక్ష్మయ్య, కర్నాటి ప్రభాకర్, భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో ఎం కె ఆర్ డిగ్రీ కళాశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం

**2026 27 సంవత్సరానికి ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్ ) గోల్డ్ మెడల్ అందజేస్తా!**

**కీర్తిశేషులు గాజుల అభినయ్ రాజ్ తల్లిదండ్రులు గాజుల రాజేష్ ఉషారాణి**

దేవరకొండ నీలగిరి వార్త

కంటి వారోత్సవాల్లో భాగంగా దేవరకొండ లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎం కె ఆర్ డిగ్రీ కళాశాలలో ఎం జె ఎఫ్ లయన్ గాజుల రాజేష్ జోన్ చైర్మన్ గాజుల ఉషారాణిల కుమారుడు గాజుల అభినయ్ రాజు జ్ఞాపకార్థంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి అధ్యక్షత వహించగా లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ గుద్దేటి జంగయ్య లు మాట్లాడుతూ అభినయ్ రాజు ఎం కె ఆర్ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి అని రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గాజుల అభినయ్ రాజు ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించి విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా గాజుల రాజేష్ దంపతులు మాట్లాడుతూ తన కుమారుడు ఇదే కళాశాలలో విద్యను అభ్యసించాడని తాను అల్యూమినియం కమిటీ చైర్మన్గా కొనసాగుతున్నానని తన కుమారుడు జ్ఞాపకార్థం విద్యార్థులకు వచ్చే సంవత్సరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ను అందించనున్నట్లు ప్రకటించారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు అనిర్వచనీయమైనవని తాను గత మూడు సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ సేవలను గమనిస్తున్నానని తాను సైతం లయన్స్ క్లబ్ లో సభ్యుడుగా చేరానని పేర్కొంటూఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) కు వాటర్ కు ఫిల్టర్ అందించాలని అధ్యక్షులను కోరగా అధ్యక్షులు గుద్దేటి జంగయ్య వాటర్ ఫిల్టర్ ను అందించేందుకు హామీ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కాశిరెడ్డి రవీందర్ రెడ్డి, కోశాధికారి చిలుకూరి కాశీనాథ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి ,జోన్ చైర్మన్ గాజుల ఉషారాణి, ఎం జె ఎఫ్ లయన్ గాజుల రాజేష్, సీనియర్ లయన్స్ వనం శ్రీనివాసులు, వస్కుల సత్యనారాయణ, ఆప్తమాలిస్టు ఆనంద్, హరి, కళాశాల అకాడమీ కోఆర్డినేటర్ సి. లింగమయ్య, సిఓఈ జి లింగారెడ్డి ,హెల్త్ భాగ్య కోఆర్డినేటర్ వి. వెంకటేష్, డాక్టర్ సిహెచ్ రామరాజు ,ఆర్ .నాగేందర్, అద్దంకి శీను, బి. సురేష్, జగపతిబాబు, నర్మదా దేవి, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు






# అక్రమ అరెస్టులకు కాంగ్రెస్ నిరసన

**ఈసీ తీరును ఎండగట్టిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వీరమల్ల శ్రీశైలం**

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, అక్టోబర్ 8:**

ఎన్నికల కమిషన్‌ను అడ్డుపెట్టుకుని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తోందని గట్టుపల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వీరమల్ల శ్రీశైలం ఆరోపించారు. ప్రజల ఓటు హక్కుతో చెలగాటమాడే ప్రయత్నాలను ఎంత మాత్రం సహించేది లేదని ఆయన హెచ్చరించారు. రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీల అరెస్టులను నిరసిస్తూ గురువారం గట్టుపల్ మండల కేంద్రంలోని చౌరస్తాలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ. ప్రజాస్వామ్యానికి వెన్నెముకైన ఓటు హక్కును కాపాడాల్సిన ఎన్నికల కమిషన్ తీరుపైనే ప్రజల్లో అనుమానాలు తలెత్తే పరిస్థితి రావడం దురదృష్టకరమన్నారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ.. కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఓటే ప్రజల చేతిలో ఉన్న అసలైన ఆయుధమని.. ఆ ఓటునే ప్రశ్నార్థకం చేస్తే ప్రజాస్వామ్యానికి అర్థమే ఉండదని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికార వ్యవస్థలను తనకు అనుకూలంగా ఉపయోగించుకుంటోందని శ్రీశైలం విమర్శించారు. ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు అరెస్టులు, అణచివేత చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీ, ఖర్గేలను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజల తరపున ప్రశ్నించే గొంతులను అరెస్టులతో అణచలేరని అన్నారు. ఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలి ఎన్నికల కమిషన్‌పై ప్రజలకు పూర్తి విశ్వాసం కలిగేలా వ్యవహరించాల్సిన బాధ్యత ఈసీపై ఉందని శ్రీశైలం అన్నారు. ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఓటు హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నినాదాలతో హోరెత్తిన చౌరస్తా అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీల అరెస్టులను నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు నామని జగన్నాథం, రావుల స్వప్న రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్, భీమనపల్లి రామయ్య, చందా శ్రీలత వెంకటేశం, మోదుగు బాల్‌రెడ్డి, మాదగోని శేఖర్, ఖమ్మం లక్ష్మయ్య, యిడం గణేష్, భీమనపల్లి రాజు, భీమగాని మల్లేష్, దోర్నాల అంజయ్య, శంకరప్ప, మాధగోని వెంకటయ్య, జాజుల యాదయ్య, నూర్ మహమ్మద్, గజ్జి వెంకటరమణ, శౌరెల్లి, గోలి ప్రసాద్, పగిళ్ల యాదయ్య, వీరమల్ల మల్లేష్, నామని వెంకటేశం, పున్న శివ, చెరుపల్లి వెంకటేశం, శంకర్ నాయక్, పెదగాని నరేందర్, లడే యాదయ్య, మాధగోని వీరస్వామి, రావుల పర్వతాలు, జలంధర్, భుజంగం, దుబ్బాక సుధాకర్, కర్నాటి గణేష్, పగడాల రాజు, ఖమ్మం పాండు, అబ్బాస్, నయీమ్, వావిళ్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యాన్ని పాతరేస్తారా

**రాహుల్, ప్రియాంకల అరెస్టులపై మండిపడ్డ కాంగ్రెస్ నేతలు**

**ఓటు హక్కును కాలరాస్తే ఖబడ్దార్.. ఉద్యమం ఉధృతం చేస్తాం**

**ఎన్నికల సంఘం తీరుపై నేతల ధ్వజం.. అధికారి బర్తరఫ్‌కు డిమాండ్**

**చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, అక్టోబర్ 08:**

అక్రమ అరెస్టులతో ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీతో పాటు ఇండియా కూటమి నాయకుల అరెస్టులను నిరసిస్తూ గురువారం చండూరులో రాస్తారోకో నిర్వహించారు. రోడ్డుపై బైఠాయించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల సాగర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఐతరాజు మల్లేశ్ మాట్లాడుతూ.. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కాలనుకుంటే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు. అరెస్టులు, కేసులతో ప్రజా ఉద్యమాలను అణచివేయడం సాధ్యం కాదన్నారు. నరేంద్ర మోదీ, అమిత్‌షాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఇండియా కూటమి నాయకుల పోరాటం ఆగదని అన్నారు. ఓటు తొలగిస్తే.. ఊరుకునేది లేదుఎన్నికల సంఘం తీరుపై కాంగ్రెస్ నాయకులు తీవ్ర ఆరోపణలు చేశారు. అధికార పార్టీ కనుసన్నల్లోనే ఎన్నికల సంఘం వ్యవహరిస్తోందని ఆరోపించారు. అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించే ప్రయత్నాలు జరిగితే సహించేది లేదన్నారు. ఒక్క అర్హుడి ఓటు తొలగించినా ప్రజల తరఫున పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. కేంద్ర ఎన్నికల అధికారి విఘ్నేశ్‌కుమార్‌ను వెంటనే విధుల నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరుఢిల్లీలో రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలపై పోలీసులు వ్యవహరించిన తీరును కాంగ్రెస్ నేతలు తప్పుబట్టారు. ప్రజల తరఫున ప్రశ్నించే నాయకులను పోలీసు బలంతో అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునే పోరాటంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని, అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, సమయం వచ్చినప్పుడు తగిన సమాధానం చెబుతారని అన్నారు. రాస్తారోకోతో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ భూతరాజు దశరథ, జిల్లా నాయకుడు కాసాల జనార్ధన్‌రెడ్డి, కౌన్సిలర్ కోడి సుష్మవెంకన్న, పందిరి రాధ, కారింగు పల్లవి, ఫరీఫ్, మొగుదాల వెంకన్న, ఖలీల్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంగెపు శ్రీను, పన్నాల లింగయ్య, కారింగు రామ్మూర్తి, నేర్లకంటి రవికుమార్, సుజావుద్దీన్, కన్నెబోయిన నాగరాజు, ఇరిగి వెంకటేశం, గండు వెంకట్‌గౌడ్, రమాదేవి, పంగ రామకృష్ణ, బొల్ల జనార్ధన్, సత్యం, సర్వేశచారి తదితరులు పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

**వేములపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు రేగట్టి రవీందర్ రెడ్డి**

**కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీనామా చేయాలి**

**ఓటరు జాబితా సవరణ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలి**

**నీలగిరి వార్త /అక్టోబర్ 8/ నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్**

ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో జరుగుతున్న అక్రమాలను నిరసిస్తూ వేములపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నార్కెట్పల్లి టు అద్దంకి హైవే రోడ్డు పై భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ నిరసనలో లివేములపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రెగట్టి రవీందర్ రెడ్డి మాట్లాడుతూలి.దేశంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని అన్నారు. ఎన్నికల సంఘం ఏకపక్ష, పక్షపాత విధానాలను తక్షణమే విడనాడాలని డిమాండ్ చేశారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వెంటనే నిలిపివేయడంతో పాటు, ఈ ప్రక్రియలో అక్రమంగా తొలగించిన ఓట్లన్నింటినీ తక్షణమే పునరుద్ధరించాలని కోరారు. ఓటరు జాబితాకు సంబంధించిన అంశాలపై పెండింగ్‌లో ఉన్న కేసులను సుప్రీంకోర్టు సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల సంఘం పనితీరుపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోందని, పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రజా సమస్యలపై గళం విప్పుతున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు కాంగ్రెస్ ఎంపీలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వారిపై నమోదు చేసిన తప్పుడు కేసులను తక్షణమే ఉపసంహరిం చుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని, ఓటు హక్కును కాపాడేందుకు అవసరమైన ప్రతి పోరాటంలో కాంగ్రెస్ శ్రేణులు ముందుంటాయని లిరెగట్టి రవీందర్ రెడ్డిలి స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో వివిధ గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు సర్పంచులు ఉప సర్పంచులు వార్డ్ మెంబర్స్ పిఎసిఎస్ డైరెక్టర్స్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ అనుభంద యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు



# మిర్యాలగూడలో ఆర్టీఐ అవగాహన కార్యక్రమం

**ఆర్టీఐ చట్టంపై అధికారులు, పీఐఓలకు అవగాహన**

**నీలగిరి వార్త/ అక్టోబర్ 8/ నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్**

సమాచార హక్కు చట్టం--2005పై ప్రజలు, అధికారులు అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని ఆర్టీఐ అవగాహన కార్యక్రమంలో అధికారులు పేర్కొన్నారు. ఆర్టీఐ వీక్--2026లో భాగంగా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్‌డీఓ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి మిర్యాలగూడ ఆర్‌డీఓ హాజరై సమాచార హక్కు చట్టం--2005 ఉద్దేశాలు, ప్రజలకు సమాచారాన్ని అందించడంలో అధికారుల బాధ్యతలపై వివరించారు. రిటైర్డ్ తహసీల్దార్ రామలింగం ముఖ్య అతిథిగా పాల్గొని ఆర్టీఐ చట్టంలోని ముఖ్యమైన అంశాలపై సిబ్బంది, పీఐఓలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల డివిజన్ స్థాయిలకు చెందిన పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ లు పాల్గొన్నారు




# టీబీ రహిత గ్రామాలుగా శేరిగూడెం, కమ్మగూడెం

**జిల్లా స్థాయిలో గుర్తింపు..**

**సర్పంచ్‌లకు ప్రశంసాపత్రాలు**

**వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తల సేవలే అవార్డుకు కారణమన్న సర్పంచ్‌లు**

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, అక్టోబర్ 8:**

క్షయవ్యాధి (టీబీ) నిర్మూలనలో గట్టుప్పల మండలంలోని శేరిగూడెం, కమ్మగూడెం గ్రామాలు సత్తాచాటాయి. నల్లగొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో టీబీ రహిత గ్రామాలుగా ఈ రెండు గ్రామాలు గుర్తింపు పొందాయి. దీంతో జిల్లాలోనే ఆదర్శ గ్రామాలుగా నిలిచాయి.జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన ఆత్మీయ పురస్కార కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ చేతుల మీదుగా శేరిగూడెం సర్పంచ్ పంకెర్ల ప్రభాకర్, కమ్మగూడెం సర్పంచ్ మెరుగు సాలమ్మ ప్రశంసాపత్రాలు, పంచాయతీ అవార్డులను అందుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామాల్లో టీబీని పూర్తిగా నిర్మూలించేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చేసిన కృషి అభినందనీయమన్నారు. అనుమానితులను గుర్తించి సకాలంలో పరీక్షలు నిర్వహించడం, వ్యాధి నిర్ధారణ అయిన వారికి నిరంతరం మందులు అందించడం, చికిత్సపై అవగాహన కల్పించడంతోపాటు బాధితుల్లో మనోధైర్యం నింపడంలో వైద్య సిబ్బంది కీలక పాత్ర పోషించారని తెలిపారు.గ్రామాలను టీబీ రహితంగా తీర్చిదిద్దడంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు చేసిన సేవల ఫలితంగానే తమ గ్రామాలకు ఈ గుర్తింపు దక్కిందన్నారు. ఈ అవార్డును గ్రామ ప్రజలకు, వైద్య సిబ్బందికి అంకితం చేస్తున్నట్లు సర్పంచ్ ప్రభాకర్ పేర్కొన్నారు.



# రాహుల్ గాంధీ అక్రమ అరెస్టుకు నిరసనగా దేవరకొండలో ధర్నా

**దేవరకొండ బస్టాండ్ వద్ద నిరసన**

**సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి**

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారపాకుల సురేష్ గౌడ్**

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ అక్రమ అరెస్టు నిరసిస్తూ గురువారం స్థానిక బస్టాండ్ వద్ద ధర్నా చేపట్టారు చేశారు. వందలాది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ర్యాలీగా బయలుదేరి ఓటు చోరీపై నినాదిస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారపాకుల సురేష్ గౌడ్ మాట్లాడుతూ ఓటు చోరీపై ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజల ఓటు హక్కును కాపాడే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ అంబేద్కర్ కు నిజమైన వారసుడు, బహుజన సిద్ధాంతకర్త మాన్యశ్రీ కాన్షీరాం

**-రక్తపు బొట్టు నేలరాలకుండానే బ్యాలెట్‌తో రాజ్యాధికారం సాధించిన మహనీయుడు**

**-నేడు ఆయన వర్ధంతి**

భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు నిజమైన వారసుడిగా,బహుజన సిద్ధాంతకర్త మాన్యశ్రీ కాన్షీరాం అని చెప్పవచ్చు. బహుజన్ సమాజ్ పార్టీ నిర్మాత కాన్షిరామ్ సిక్కు చమార్ కులస్తులైన తేల్సింగ్, బిషన్సింగ్ కౌర్‌లకు మార్చి 15, 1934 పంజాబ్ రాష్ట్రంలో రోపార్ జిల్లా కావాస్పూర్ గ్రామంలోజన్మించాడు. తన 31వ ఏటనే అంబేద్కర్ రచించిన 'కుల నిర్మూలన ' గ్రంథం ద్వారా ప్రేరేపితుడయ్యాడు. తన తల్లికి ముప్పైపేజీల ఉత్తరం రాస్తూ 'ఇక నుంచి నేను కుటుంబ బాంధవ్యాలను తెంచుకుంటున్నాను. నా కోసం మీరు వెతకవద్దు' అంటూ బయటికి వెళ్లి, చనిపోయే వరకు తిరిగి ఇంటికి వెళ్లలేదు. 1984 ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీని స్థాపించాడు. 'ఒక ఓటు-ఒక నోటు' అనే నినాదంతో ప్రజల దగ్గరకు వెళ్లి వారిచ్చే డబ్బుతోనే ప్రచారం చేశాడు. ''కులాన్ని నిర్మూలిద్దాం-బహుజన సమాజాన్ని'' నిర్మిద్దాం అంటూ దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టాడు. నువ్వు 85 శాతం ఉండగా 15 శాతం మీద ఎందుకు ఆధారపడతావు? నడువు పార్లమెంటుకు, అసెంబ్లీకి నడువు. నీ కాళ్లమీద నీవే నడువు అంటూ బహుజనులను ఉసిగొల్పాడు.భారతదేశంలో తొలి దళిత మహిళ ముఖ్యమంత్రిగా కుమారి మాయావతిని చేశాడు.రాజకీయ పునర్నిర్మాణం లేకుండా ఎటువంటి సాంస్కృతిక పునర్నిర్మాణం సాధ్యంకాదన్న డా బీఆర్ అంబేత్కర్ సూత్రీకరణను మనస్సాక్షిగా విశ్వసించి ఆ ఆశయ సాధనకోసం జీవితకాలం వెచ్చించినవాడు కాన్షిరామ్. రాజకీయాధికారమనే ''మాస్టర్ కీ'' సకల సమస్యలకు పరిష్కారమని భావించిన అంబేద్కర్ కలల సౌధం నిర్మించాలనుకున్నాడు కాన్షిరామ్. లక్ష్య సాధనలో సైంటిస్ట్ , సోషల్ సైంటిస్ట్ గా మారిపోయాడు..రక్తపు బొట్టు నేలరాలకుండానే భారతదేశంలో బ్యాలెట్ పద్దతిలో రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించాడు. ''ఈ దేశానికీ కాబోయే పాలకులం, నోట్ల రాజ్యాన్ని చెరిపి ఓట్ల రాజ్యం స్థాపించడం మనకర్తవ్యం అనే స్పృహను కల్పించాడు.''ఆత్మగౌరవం, సమానత్వం, కుల రహిత సమాజం కొరకు పోరాటం నడిపాడు. ఒక్కడిగా మొదలై, 25 మందితో మొదటి సమావేశంతో కదిలి లక్నోలో 25 లక్షల మంది ప్రజలతో బహుజన మహా సభలు నడిపించాడు. రెండు పాదాలు- రెండు చక్రాల (కాళ్లు, సైకిల్ )తో భారతదేశమంతటా పర్యటించి, సామాజిక చైతన్య ఉద్యమం నడిపించాడు. సాంస్కృతిక ఉద్యమానికి తెరలేపారు.సామాజిక విప్లవకారులైన గౌతమ బుద్ధుడు, మహాత్మాజ్యోతిరావు పూలే, సంత్ రవిదాస్, ఛత్రపతి సాహుమహారాజ్, డా బీఆర్ అంబేత్కర్, పెరియార్ రామస్వామి, నారాయణగు రు, సావిత్రీబాయి పూలే జీవిత చరి త్రలు, వారి త్యాగాలను గురించి ప్రజల మధ్య చర్చించే వారు. దేశానికీ కావల సింది వక్తలు కాదు సమీకరించేవారు కావాలని నొక్కి చెప్పేవారు.

# సౌత్ ఇండియా షాపింగ్ మాల్ లో దసరా,దీపావళి సరసమైన ధరలతో షాపింగ్

**-సౌత్ ఇండియా షాపింగ్ మాల్ యాజమాన్యం**

**బాచుపల్లి నీలగిరి వార్త..**

బాచుపల్లి సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ 40వ స్టోర్ శుభారంభం 2026 అక్టోబర్ 8వ తేదీన బాచుపల్లి, మియాపూర్ రోడ్డులోని అమీన్‌పూర్‌లో సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ తమ 40వ స్టోర్ కు శుభారంభం చేసింది. ఈ నూతన స్టోర్‌లో దసరా, దీపావళి ప్రత్యేక కలెక్షన్స్‌లో భాగంగా కుటుంబంలో అన్ని తరాల వారి అభిరుచులను ప్రతిబింబించే సంప్రదాయ చీరెలు, పండగ అలంకరణ దుస్తులు, సరికొత్త డిజైన్స్ వంటి వైవిధ్యభరిత ఉత్పత్తులను సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ నిర్వాహకులు ఒకేచోట విక్రయానికి అందుబాటులో ఉంచడం విశేషం. ప్రముఖ నటీమణి కుమారి వైష్ణవి చైతన్య జ్యోతిని వెలిగించి,రిబ్బన్ కత్తిరించడం ద్వారా ఈ సరికొత్త స్టోర్ శుభారంభానికి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున షాపింగ్‌ప్రియులు విచ్చేసి, సౌత్ ఇండియా షాపింగ్‌మాల్‌కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కుమారి వైష్ణవి చైతన్యమాట్లాడుతూ. బాచుపల్లిలో సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ తన చేతులమీదుగా శుభారంభం చేసుకోవడం ఆనందకర విషయం అన్నారు. ముఖ్యంగా దసరా, దీపావళి పర్వదినాల సందర్భంగా కుటుంబసభ్యుల అభిరుచులను ప్రతిబింబించే వైవిధ్యభరిత వస్త్రాలు ఈ సరికొత్త స్టోర్‌లో అందుబాటులో ఉండటం విశేషమని ఆమె అన్నారు. ఈ సరికొత్త స్టోర్స్ శుభారంభం సందర్భంగా సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ యాజమాన్యం విశ్వనగరంగా విస్తరిస్తున్న హైదరాబాదులోని బాచుపల్లి ప్రాంత షాపింగ్‌ప్రియులకు హృదయపూర్వక స్వాగతం పలికి, కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.పొట్టి వెంకటేశ్వర్లు, ఛైర్‌పర్సన్ ఒ హోల్-టైం డైరెక్టర్"విశ్వనగరంగా విస్తరిస్తున్న హైదరాబాద్‌లోని బాచుపల్లి ప్రాంతంలో 40వ స్టోర్‌ను ప్రారంభించడం మాకు ఎంతో ఆనందంగా,మరెంతో గర్వకారణంగా ఉంది.ఈ ప్రాంతంలో షాపింగ్‌ప్రియుల కుటుంబాల సమాఖ్య పెద్ద ఎత్తున ఉండటం,వారి పర్వదిన అవసరాలకు, వివాహ వేడుకలకు సరితూగే వస్త్రాలను మేము అందజేయడం సంతోషదాయకం"అన్నారు.శీర్ణ రాజమౌళి, మేనేజింగ్ డైరెక్టర్"దసరా, దీపావళి పర్వదినాలకు, వివాహ వేడుకలకు, కుటుంబసభ్యుల అందరి అవసరాలను దృష్టిలో ఉంచుకుని, వారి అభిరుచులకు అనువైన వస్త్ర ఉత్పత్తులను హాయిగొలిపేలా,అత్యంత సౌకర్యంతో అందజేయడమే మా లక్ష్యం"అన్నారు.శ్రీ తిరువీధుల ప్రసాదరావు, హోల్-టైం డైరెక్టర్ "మీకు సంప్రదాయాన్ని ప్రతిబింబించే పట్టుచీరెలు కావాలన్నా, పండగ చీరెలు కావాలన్నా, క్యాజువల్ వేర్ కావాలన్నా, కుటుంబంలోని అన్నితరాల వారినీ మెప్పించే వెరైటీలు మా సరికొత్త స్టోర్‌లో ఉన్నాయి"అన్నారు.పవిత్ర దసరా, దీపావళి పర్వదినాలు, అదేవిధంగా వివాహాది శుభకార్యాల సందర్భంగా పూర్తి కుటుంబ అవసరాలను దృష్టిలో ఉంచుకుని బాచుపల్లిలోని సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ 40వ స్టోర్ అందిస్తున్న







ప్రత్యేక కలెక్షన్లు మహిళల కోసం అందమైన కంచి పట్టుచీరెలు, ఫ్యాన్సీ చీరెలు, భారతదేశ వ్యాప్తంగా మాస్టర్ వీవర్స్ రూపొందిస్తున్న కళాత్మక సమర్పణలు, పెళ్లికుమార్తెకు వన్నె తెచ్చే వైవిధ్యభరిత సంప్రదాయ వస్త్రాలుపురుషుల కోసం అద్భుతమైన డిజైనర్ కుర్తాలు,సాంప్రదాయిక ఎత్నిక్ వస్త్రాలు, ఫార్మల్ సూట్స్, అధునాతన క్యాజువల్ స్టైల్స్ చిన్నారుల కోసం ఆకర్షణీయమైన అందాల రంగుల్లో ఆకట్టుకునే ట్రెండీ ఫెస్టివల్ సూట్స్సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ వారు బాచుపల్లిలోని మియాపూర్ రోడ్డు, అమీన్‌పూర్ లో సరికొత్తగా ప్రారంభించిన 40వ స్టోర్‌కు విచ్చేసి.దసరా,దీపావళి పర్వదినాల సందర్భంగా ఆహ్లాదకరమైన షాపింగ్ అనుభూతిని పొందవలసిందిగా, ప్రారంభోత్సవ ఆఫర్లను సద్వినియోగం చేసుకోవలసిందిగా.బాచుపల్లి, మియాపూర్,అమీన్‌పూర్ పరిసర ప్రాంతాలకు చెందిన షాపింగ్‌ప్రియులకు ఆత్మీయ స్వాగతం పలుకుతున్నారు.

# అధికారుల నిర్లక్ష్యం మక్తా మహబూబ్‌పేట్ 241 డివిజన్‌లో బతుకమ్మ ఏర్పాట్లు శూన్యం

**మియాపూర్ నీలగిరి వార్త ..**

మక్తా మహబూబ్‌పేట్ 241 డివిజన్‌లో బతుకమ్మ పండుగ సమీపిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకు ఎలాంటి సరైన ఏర్పాట్లు చేయకపోవడం పట్ల స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.బతుకమ్మలు ఆడుకునేందుకు అవసరమైన ప్రదేశాలను సిద్ధం చేయాలని, పారిశుధ్యం, లైటింగ్ తదితర సౌకర్యాలు కల్పించాలని చాలాసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం.బతుకమ్మ పండుగలో మహిళలు, ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున కనీస సౌకర్యాలు లేకపోవడం వల్ల వారు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మక్తా మహబూబ్‌పేట్ 241 డివిజన్‌లో బతుకమ్మ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను తక్షణమే పూర్తి చేయాలని కోరుతున్నాము. ప్రజల ఫిర్యాదులను ఇకనైనా నిర్లక్ష్యం చేయకుండా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలనీ ప్రజలు కోరారు.



# కేశవ్ పల్లి గ్రామంలో పొలాలలో మోటార్ల వైర్ల దొంగతనం జరుగుతుండడంతో

**రైతులకు అండగా పోలీసులు రాత్రులు కావాలి చేస్తున్నారు**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబు పెట్ మండలం:**

నవాబుపేట్ మండల పరిధిలోని కేశవ పల్లి గ్రామంలో దొంగలు పొలాలలో ఉన్న మోటార్ వైర్లను అదనగా చూసుకొని దొంగతనాలకు పాలు పడుతుండడంతో. ఏమి చేయాలో తెలియక రైతులు. బిక్కుబిక్కుమంటూ రాత్రులు అనకుండా పొలాలకు పరిమితమయ్యారు ఒక్కొక్క మోటర్కు 15 నుంచి 20 వేల రూపాయలు ఖర్చు చేసి వైర్లతో మోటర్లు బిగించుకుంటే దొంగలు మోటార్ వైర్లను ఇప్పటివరకు 20 మంది రైతుల పొలాల దగ్గర తీసుకుపోవడంతో ఏమి తెలియని తెలియని స్థితిలో వారికి అండగా నవాబుపేట్ పోలీస్ అధికారులు రాత్రుల్లో రైతులతో పాటు పహారికాస్తున్నారు నిర్వహిస్తున్నారు. రైతులు రాత్రుల్లో కరెంటుతో ఇప్పటికే కష్టాలు అనుభవిస్తుంటే అందులో దొంగతనాలతో రైతులు పూర్తిగా నష్టపోతున్నారని తెలిపారు వీరికి అండగా పోలీసులు ఉండడం గ్రామస్తులు సంతోషకరం వ్యక్తం చేశారు. ఫుల్ మామిడిలో కూడా ఇలాగే రైతులకు అండగా పోలీసులు ఉంటే బాగుండేదని రైతులు కోరుచున్నారు.





# అత్తాపూర్.కేశంపల్లి తండాలో పంటల వైవిధ్యీకరణపై రైతులకు అవగాహన

**అత్తాపూర్ గ్రామంలో ఏవో జ్యోతి గ్రామ సర్పంచ్ సంతోష్ రెడ్డి చేతుల మీదుగా కుసుమల పంపిణీ**

**ప్రభుత్వం నుంచి వచ్చే రైతులకు సంబంధించిన విత్తనాలను అందరు సద్వినియోగం చేసుకోవాలి**

**అత్తాపూర్ గ్రామ సర్పంచ్ మేకల సంతోష్ రెడ్డి**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం:**

నవాబుపేట: కేశంపల్లి తండాలో టి ఎస్ పి , ఎస్సీ ఎస్పీ అత్తాపూర్ గ్రామంలో కార్యక్రమాల్లో భాగంగా రైతులకు పంటల వైవిధ్యీకరణ, నూనెగింజల సాగు ఆధునిక వ్యవసాయ సాంకేతికతలపై అవగాహన కల్పించేందుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ట్రవీక్ , వికారాబాద్, ఏ ఎస్ ఆర్ తాండూర్. ఐ కార్ - ఐ ఐ ఓ ఆర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో టీవీ ఆర్కే వికారాబాద్ కోఆర్డినేటర్ డా. ఉమారాజశేఖర్, ఏ ఎస్ ఆర్ తాండూర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్, హెడ్ డా. సి. సుధారాణి, నవాబుపేట మండల వ్యవసాయ అధికారి జ్యోతి, ఐ కార్ -ఐ ఐ ఓ ఆర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. ఆర్.డి. ప్రసాద్, ఏ ఎస్ ఆర్ సైంటిస్ట్ శ్రీమతి మాణిక్య మినీ, అత్తాపూర్ సర్పంచ్ సంతోష్ రెడ్డి, ఏఎంసి చైర్మన్. గీతా సింగ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ట్రవీక్ వికారాబాద్ కోఆర్డినేటర్ డా. ఉమారాజశేఖర్ మాట్లాడుతూ, వర్షాధార ప్రాంతాల్లో రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా పంటల వైవిధ్యీకరణను చేపట్టాలని సూచించారు. తక్కువ నీటి లభ్యత ఉన్న పరిస్థితుల్లో కుసుమ వంటి నూనెగింజల పంటలను సాగులోకి తీసుకురావడం ద్వారా రైతులకు అదనపు ఆదాయ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. శాస్త్రవేత్తలు సూచించే ఆధునిక సాంకేతిక పద్ధతులను రైతులు క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు.ఏ ఎస్ ఆర్ తాండూర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్, హెడ్ డా. సి. సుధారాణి మాట్లాడుతూ, రైతులు నూనెగింజల పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ముఖ్యంగా ప్రాంతీయ పరిస్థితులకు అనుగుణంగా కుసుమ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. శాస్త్రీయ సాగు పద్ధతులను పాటించడం ద్వారా పంట దిగుబడులు నాణ్యతను మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు.నవాబుపేట మండల వ్యవసాయ అధికారి జ్యోతి మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న టి.ఎస్.పి , ఎస్సీ ఎస్పీ కార్యక్రమాల ద్వారా అందుతున్న సాంకేతిక సహాయం మరియు విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు పంటల ఎంపికలో స్థానిక వాతావరణం, నీటి లభ్యత మార్కెట్ అవకాశాలను పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో భాగంగా చిట్టిగడ్డ మరియు కేశంపల్లి తండాలకు చెందిన టి ఎస్ పి , ఎస్సీ ఎస్పీ రైతులతో కలిపి మొత్తం 130 మంది రైతులకు సఫ్లోవర్ (కుసుమ) ఐ ఎస్ ఎఫ్ -764 రకం విత్తనాలను పంపిణీ చేశారు. అలాగే ఐ కార్ -ఐ ఐ ఓ ఆర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. ఆర్.డి. ప్రసాద్ బయోపాలిమర్ టెక్నాలజీపై రైతులకు వివరించి, దాని వినియోగ విధానాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించారు. బయోపాలిమర్ వినియోగం ద్వారా విత్తనాల చుట్టూ తేమను నిలుపుకోవడం, విత్తన మొలక ప్రారంభ దశలో మొక్కల పెరుగుదలకు కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు.అత్తాపూర్. గ్రామ సర్పంచ్ మేకల సంతోష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని రైతులు ప్రభుత్వం నుంచి వచ్చే విత్తనాలు ఏవైనా సద్వినియోగం చేసుకొని మంచి దిగుబడి పంటలు పండించుకొని సంతోషంగా ఉండాలని అదే విధంగా గ్రామంలో కుసుమల పంపిణీ ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడితో పంటలు వచ్చేలా పనిచేయాలని ఆయన తెలిపారు.కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఆదిల్, పవన్, రాజు తదితరులు పాల్గొని రైతులకు అవసరమైన సాంకేతిక సహకారం అందించారు. మొత్తం 130 మంది రైతులు ఈ









కార్యక్రమంలో పాల్గొని శాస్త్రవేత్తల నుంచి పంటల సాగు మరియు ఆధునిక సాంకేతికతలపై అవగాహన పొందారు.

# మా స్థలంలో నిర్మిస్తున్న డ్వాక్రా మహిళ భావన నిర్మాణాన్నివెంటనే ఆపాలి

**మా పైన ఉన్న భూమిలో అసైడ్ భూమిలో దౌర్జన్య నిర్మిస్తున్న గ్రామ సర్పంచ్**

**పనులు ఆపకపోతే ఎక్కడికైనా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాము**

**మాపై రాజకీయ కక్ష చర్యలకు పాల్పడుతున్న నాయకులు**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం:**

నవాబుపేట్ మండల పరిధిలోని అక్నాపూర్ గ్రామంలో గల 297లో 30 గుంటల లావాని పట్టా భూమిని సర్పంచ్ వారి అనుచరులు కలిసి లేకుండా మహిళ భవనం కట్టుచున్నారు.వెంటనే పనులను ఆపై మాకు న్యాయం చేయాలని అక్నాపూర్ గ్రామానికి చెందిన కరణం బ్రహ్మయ్య తండ్రి రామలింగం తెలిపారు గ్రామంలోని భూమిని గత 60 సంవత్సరాలుగా మా ఆధ్వర్యంలో మాధీనంలోనే ఉందని అట్టి భూమిని సర్పంచ్ అయినటువంటి ఆమె భర్త బందయ్య ఎలాంటి అనుమతులు లేకుండా డ్వాక్రా మహిళ భవనాన్ని నిర్మిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు మా యొక్క అనుమతి లేకుండా మా భూమిలో డ్వాక్రాబైలం నిర్మించొద్దని వారిని కోరగా వారు మాపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని తెలిపారు అసలు మాది అక్నాపూర్ గ్రామం కాదని మీకు ఎలాంటి సంబంధం లేదు ఊరిలోనే మమ్మల్ని మా కుటుంబాన్ని కించపరిచి మాట్లాడుతున్నారని తెలిపారు ప్రభుత్వపరంగా అధికారులను కలిసి మా సమస్యను విన్నవించుకోవడం జరిగిందని వారి నుండి కూడా మాకు సానుకూలంగానే స్పందించారని అయినా వినకుండా భూమిలో భవనాన్ని నిర్మించడంలో ఎంతవరకు న్యాయమని వారు తెలిపారు. మా భూమిలో భవనాన్ని నిర్మిస్తే దాన్ని నిర్మించకుండా అడ్డుకుంటామని దీనిపైన ఎక్కడికైనా వెళ్లడానికి ఎంత దూరమైన వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామని మాకు ఇక్కడి నుంచి న్యాయం చేయకపోయినా కోర్టు ద్వారా అప్పిలు చేయడం జరుగుతుందని తెలిపారు మా కుటుంబం గురించి అక్నాపూర్ గ్రామంలో అడిగి తెలుసుకోవాలన్నారు మా తాత ముత్తాతల నుండి మా ఆస్తులు ఉన్నాయని మా కుటుంబంతో ఎన్నో కుటుంబాలకు జీవన ఉపాధిని కూడా కల్పించిన దాఖలు ఉన్నాయని తెలిసి తెలియని మాటలు మాట్లాడడం సరైన పద్ధతి కాదని వారు ధ్వజమెత్తారు మా స్థలంలో డ్వాక్రా మహిళ భవనాన్ని నిర్మిస్తే కోరుకునే ప్రసక్తి లేదని వారు తెలిపారు.



## నాటు సారా తయారీపై ఎక్సైజ్ శాఖ దాడులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు, కామారెడ్డి ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పోశెట్టి ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాస్, సిబ్బంది, సంబంధిత అధికారులు గురువారం రామారెడ్డి మండలంలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక దాడులు, తనిఖీలు నిర్వహించారు.

కామారెడ్డి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కన్నాపూర్ తండా, దుబ్బ తండా, స్కూల్ తండా, జగదాంబ తండా, బట్టు తండా తదితర ప్రాంతాల్లో నిర్వహించిన తనిఖీల్లో కన్నెగూడెం తండా శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన 40 లీటర్ల బెల్లం పానకం తయారీకి వినియోగించే ఎఫ్‌జే వాష్‌ను గుర్తించి, అక్కడికక్కడే ధ్వంసం చేశారు. ఈ ఘటనకు సంబంధించి రెండు కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

అదేవిధంగా, పరిధిలోని కల్లు దుకాణాలను తనిఖీ చేసి, నాణ్యతా పరీక్షల నిమిత్తం కల్లు నమూనాలను సేకరించారు. అడ్లూర్ టీసీఎస్ డిపో, దేవునిపల్లి టీఎఫ్‌టీ దుకాణం నంబర్--4, అన్నారం టీఎఫ్‌టీ దుకాణం నంబర్--1 వద్ద కల్లు నమూనాలను సేకరించినట్లు అధికారులు తెలిపారు. అక్రమ నాటుసారా తయారీ, నిల్వ, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో అక్రమ మద్యం కార్యకలాపాలపై నిరంతరం నిఘా కొనసాగిస్తూ ప్రత్యేక తనిఖీలు, దాడులు నిర్వహిస్తామని ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు.



## వయోవృద్ధుల అనుభవం, జ్ఞానం సమాజానికి విలువైన సంపద





### కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త:**

వయోవృద్ధుల అనుభవం, జ్ఞానం సమాజానికి ఎంతో విలువైనవని, వారి ఆరోగ్యం, సంక్షేమం, భద్రతకు ప్రాధాన్యమివ్వాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 80 ఏళ్లు ,, అంతకంటే ఎక్కువ వయస్సు కలిగిన వయోవృద్ధులను కలెక్టర్ శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. సమాజ నిర్మాణంలో వయోవృద్ధులు అందించిన సేవలను కొనియాడారు. వారిని గౌరవించడం, ఆప్యాయతతో చూసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వయోవృద్ధులు ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతిరోజూ నడక, యోగా, తగిన వ్యాయామాలు చేయాలని కలెక్టర్ సూచించారు. వయస్సు పెరిగే కొద్దీ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ సమతుల్య ఆహారం తీసుకోవాలని, వైద్యుల సూచనలు పాటించాలని తెలిపారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతకు కూడా ప్రాధాన్యమివ్వాలని అన్నారు. వయోవృద్ధుల అనుభవాలు, సూచనలు యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. వారు గౌరవప్రదమైన జీవితం గడిపేలా సమాజంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వయోవృద్ధుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలపై వారికి అవగాహన కల్పించి, వాటిని సద్వినియోగం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గోదావరి, పున్న రాజేశ్వర్, రాజన్న, జిల్లా సంక్షేమ అధికారి వెంకటేష్, జిల్లా సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ ప్రతినిధులు, వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వయోవృద్ధులు తమ అనుభవాలను పంచుకున్నారు. వారి సేవలను గుర్తించి, సత్కరించిన ఈ కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో ముగిసింది.



## రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా కామారెడ్డిలో కాంగ్రెస్ ధర్నా

### సి ఈ సి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి: కాంగ్రెస్ నాయకులు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తదితర ఇండియా కూటమి నాయకుల అరెస్టును నిరసిస్తూ, ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ సూచనలతో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'బ్లాక్ డే' నిరసనల్లో భాగంగా కామారెడ్డిలో కూడా పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ధర్నా కార్యక్రమానికి ముందు కాంగ్రెస్ నాయకులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు ఎంతటి పోరాటానికైనా సిద్ధమని నాయకులు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ,ఎన్నికల కమిషన్ వ్యవహారశైలిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఓటు హక్కు పరిరక్షణలో ఎన్నికల కమిషన్ వైఫల్యం చెందుతోందని ఆరోపిస్తూ, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఢిల్లీలోని ఆకాశవాణి భవన్, జంతర్‌మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన చేపడుతున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ఇండియా కూటమి నాయకులను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును అణచివేయడం సరికాదని, కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి, ఓటు హక్కుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నాయకులు పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం అవసరమైతే దేశవ్యాప్తంగా మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్, కామారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనే శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు గుడుగుల శ్రీనివాస్, ఇప్ప శ్రీనివాస్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజ్మత్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పుట్నాల శ్రీనివాస్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు భూమని బాలరాజ్, కౌన్సిలర్లు అన్వర్, కళ్లెం సత్యం, అంజాద్, సిద్ధిక్, యూనుస్, కాళ్ల గణేష్, లడ్డు, జావిద్, చిట్టిబాబు, గ్యార సాయిలు, కైలాస్ లక్ష్మణ్, గంగాధర్, చాట్ల రాజేశ్వర్, అలీ బిన్ అబ్దుల్లా, అస్రార్, పట్టణ మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షుడు సిరాజుద్దీన్, ముజాహిద్, సమీర్, కిరణ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి భరత్ టింకు, డేవిడ్, ప్రభాకర్, ఆనంద్ రావు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు ప్రవీణ్, హనుమాన్ల రవి, చాట్ల వేణు, నర్సాగౌడ్, శీను, వడ్ల సురేష్, లక్కపత్ని గంగాధర్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫ్యాషన్ క్లబ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యాషన్ క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఫ్యాషన్ క్లబ్‌ను ప్రారంభించిన చైర్‌పర్సన్, నిర్వాహకులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. కామారెడ్డి పట్టణంలో నూతన వ్యాపార సంస్థలు ఏర్పాటవుతూ, ప్రజలకు వివిధ రకాల సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు.

ప్రస్తుత కాలానికి అనుగుణంగా ఫ్యాషన్ రంగంలో నూతన అవకాశాలను అందిపుచ్చుకుంటూ యువత, మహిళలు తమ ప్రతిభను చాటుకునేందుకు ఇటువంటి సంస్థలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ఫ్యాషన్ క్లబ్ నిర్వాహకులు నాణ్యమైన సేవలను అందిస్తూ ప్రజల ఆదరణ పొందాలని చైర్ పర్సన్ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ బబ్లు ,జావీద్, చిట్టి బాబు ,లడ్డు, యునుస్, సిద్దిక్, సత్యం, కో ఆప్షన్ అలీ భీన్ అబ్దుల్లా, మాజీ కౌన్సిలర్ నాయకులు అమీర్,నాగరాజు ,శ్రీకాంత్ ,ఫ్యాషన్ క్లబ్ నిర్వాహకులు, సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.





## కామారెడ్డి పట్టణ 38వ వార్డులో సీసీ డ్రైనేజీ పనులకు శ్రీకారం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి :నీలగిరి వార్త:**



జిల్లా కేంద్రంలోని 38వ వార్డులో ప్రజలకు మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో భాగంగా చేపట్టనున్న సీసీ డ్రైనేజీ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, వార్డుల్లో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యం ఇస్తూ అవసరమైన ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. సీసీ డ్రైనేజీ నిర్మాణంతో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు, ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయడమే మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ బబ్లు ,జావీద్, చిట్టి బాబు ,లడ్డు, యునుస్, సిద్దిక్, సత్యం, కో ఆప్షన్ గొనె సునీత శ్రీనివాస్ ,అలీ భీన్ అబ్దుల్లా, మాజీ కౌన్సిలర్ చాట్ల రాజేశ్వర్, నాయకులు అమీర్, నాగరాజు ,శ్రీకాంత్ ,శ్రీకర్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ పటిష్టతే ధ్యేయంగా పని చేయండి

**రాష్ట్ర ,జిల్లా, నియోజకవర్గ నాయకత్వ సూచనలు పాటిస్తూ**

**క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలపై పోరాడండి**

**కష్ట పడే ప్రతీ కార్యకర్త కష్ట సుఖాల్లో అండగా ఉంటా**

**మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 8, నిలగిరివార్త న్యూస్

బిఆర్ఎస్ పార్టీ పటిష్టత కోసం ప్రతీ ఒక్కరూ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకత్వ సూచనలు పాటిస్తూ క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలపై పోరాడుతూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటూ ఐక్యంగా పని చేస్తూ పార్టీని బలోపేతం చేయాలని కెసిఆర్ బిఆర్ఎస్ తప్ప వేరే అజెండా ఉండకూడదు రాబోయే ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్ కు కీలకం కనుక జాగ్రత్తగా పని చేయాలని కష్ట పడే కార్యకర్తల కష్ట సుఖాల్లో అండగా ఉంటూ వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటా అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం అన్నపరెడ్డిపల్లి మండలం లోని నర్సాపురం పంచాయతీ నాయకులు వారిని కలిసిన సందర్భంగా వారుకి తగు సూచనలు చేసి, వారికి అధికార పార్టీ నాయకుల నుంచి ఎదురు అవుతున్న ఇబ్బందులు గురించి అడిగి తెలుసుకున్నారు,ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు వేముల హరీష్, నర్సాపురం మాజీ సర్పంచ్ నల్లబోతుల రాములు,చెన్నుబోయిన సత్యం,వెంకటరెడ్డి, అన్నపరెడ్డి సుబ్బారావు, వార్డు మెంబర్ బాలు, తిరుపతిరావు, కృష్ణ,నాగేందర్ రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.



# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్స్ ఎన్రోల్మెంట్‌పై కిలా వరంగల్ మండల కార్యాశాల

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ అర్హత కలిగిన గ్రాడ్యుయేట్లను గుర్తించి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేయించడం, ఓటర్ ఎన్రోల్మెంట్ ప్రక్రియపై అవగాహన కల్పించడం, గ్రాడ్యుయేట్లను ప్రత్యక్షంగా కలిసి మమేకమై వారి సహకారం పొందడం, భారతీయ జనతా పార్టీ అందిస్తున్న సేవా కార్యక్రమాలను వారికి వివరించడం తదితర అంశాలపై కార్యాచరణ రూపొందించే ఉద్దేశంతో కిల వరంగల్ మండలంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్స్ ఎన్రోల్మెంట్ కార్యశాల నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్రోల్మెంట్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో విస్తృతంగా చేపట్టడం, అర్హులైన గ్రాడ్యుయేట్లను గుర్తించి వారిని ఓటర్లుగా నమోదు చేయించడం, వారితో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడం వంటి అంశాలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ఓటర్స్ ఎన్రోల్మెంట్ స్టేట్ కో-కన్వీనర్ వన్నాల వెంకటరమణ , జిల్లా కన్వీనర్ రత్నం సతీష్ , జిల్లా కో-కన్వీనర్లు, వరంగల్ తూర్పు నియోజకవర్గ కో కన్వీనర్ కొంతం సంగీత్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమం వరంగల్ తూర్పు నియోజకవర్గ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్రోల్మెంట్ కన్వీనర్ కర్నె రవీందర్ అధ్యక్షతన ఖిల వరంగల్ మండల అధ్యక్షులు తాళ్లపల్లి అర్జున్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ఖిల వరంగల్ మండలానికి చెందిన ముఖ్య సీనియర్ నాయకులు, కార్యకర్తలు, 25౦1౦3 కమిటీ సభ్యులు శ్రీరామోజు మోహనచారి,అంకాల జనార్దన్,షేర్ల అనిల్, కర్నె వాసుదేవ్,స్వర్ణజా రాజేశ్వరి,నిహారిక, సుదర్శన్, గోపి, రవీందర్, సాంబరాజు, రాజు,తదితరులు పాల్గొన్నారు.



# నేడు ఆర్ట్స్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు!

**కార్యక్రమానికి మహిళా కమిషన్ అధ్యక్షురాలు!!**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలను కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ ఆచార్య సుంకరి జ్యోతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ వేడుకలకు తెలంగాణ మహిళా కమిషన్ అధ్యక్షురాలు నేరెళ్ల శారద ప్రత్యేక ఆహ్వానితురాలిగా హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, పోలీస్ కమిషనర్ శ్వేతా రెడ్డి, కుడా చైర్మన్ గుండు సుధారాణి, కాకతీయ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు ఆచార్య బొద్దిరెడ్డి రమ, డాక్టర్ సుకుమారి, డాక్టర్ అనిత రెడ్డి, కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం, జిల్లా పిల్లల సంరక్షణ అధికారి విశ్వజ, రాష్ట్ర నాయకురాలు ఎర్రబెల్లి స్వర్ణ తదితర ప్రముఖులు పాల్గొననున్నట్లు ప్రిన్సిపాల్ ఆచార్య జ్యోతి తెలిపారు.విద్యార్థినులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది పెద్ద సంఖ్యలో భాగస్వామ్యమై బతుకమ్మ వేడుకలను నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. తెలంగాణ పూల పండుగగా ప్రసిద్ధి చెందిన బతుకమ్మ ద్వారా రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని విద్యార్థులకు పరిచయం చేయడంతో పాటు, మహిళల సామాజిక, సాంస్కృతిక భాగస్వామ్యాన్ని చాటిచెప్పేలా ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల జీవన విధానం, ప్రకృతితో ముడిపడిన బతుకమ్మ పండుగ విశిష్టతను యువతకు తెలియజేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఆమె తెలిపారు.




# ఊళ్లపై పడ్డ పెద్దపులి: కొవ్వూరు, గౌరీపట్నం సరిహద్దుల్లో సంచారం..



కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి కొవ్వూరు:

తూర్పుగోదావరి జిల్లాలో గత కొద్ది రోజులుగా పెద్దపులి సంచారం స్థానిక ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తోంది. అడవులను విడిచిపెట్టి మైదాన ప్రాంతాలకు సంచరిస్తున్న పులి, రాత్రి సమయాల్లో ఏకంగా 20 నుంచి 30 కిలోమీటర్ల మేర ప్రయాణిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో హడలెత్తిస్తోంది. ఇటీవల సీతానగరం, తాళ్లపూడి మండలాల్లో సంచరించిన పులి, తాజాగా కొవ్వూరు మండలం దేచర్ల, దేవరపల్లి మండలం గౌరీపట్నం మేరీ మాత ఆలయం వెనుక సరిహద్దుల్లోకి ప్రవేశించినట్లు అటవీ శాఖ అధికారులు పక్కా ఆధారాలతో నిర్ధారించారు.ప్రస్తుతం గౌరీపట్నం మేరీ మాత ఆలయం వెనుక ఉన్న క్వారీ ప్రాంత సరిహద్దుల్లోనే పులి ఉనికి ఉన్నట్లు గుర్తించడంతో అటవీ శాఖ యంత్రాంగం తక్షణ చర్యలు చేపట్టింది. నాగార్జునసాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వ్ రాపిడ్ రెస్పాన్స్ టీమ్ బృందాలతో పాటు ఇతర ప్రత్యేక అటవీ శాఖ బృందాలు రంగంలోకి దిగి గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి. డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఎ. సూరిబాబు, బీట్ ఆఫీసర్ సతీష్ నేతృత్వంలో అటవీ, రెవెన్యూ అధికారులు పులి అడుగుజాడల (పగ్ మార్క్స్) ఆధారంగా దాన్ని ట్రాక్ చేస్తున్నారు. అవసరమైన చోట్ల కెమెరా ట్రాప్‌లు, బోన్లు ఏర్పాటు చేసి పులిని సురక్షితంగా బంధించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.పులి క్వారీ మరియు కొండ ప్రాంతాల వైపు సంచరిస్తుండటంతో అటవీ శాఖ అధికారులు అత్యవసర మార్గదర్శకాలు జారీ చేశారు. క్వారీ కార్మికులు, పనులకు వెళ్లే కూలీలు ఎవరూ పనులకు వెళ్లవద్దని స్పష్టం చేశారు. గౌరీపట్నం, దేచర్ల మరియు పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా చీకటి పడిన తర్వాత ఒంటరిగా బయటకు రాకూడదని సూచించారు. కొండ ప్రాంతాలు, అటవీ సరిహద్దులు, పొలాల వైపు ఎవరూ వెళ్లరాదని, రైతులు తమ పశువులను రాత్రి వేళల్లో సురక్షితమైన ప్రాంతాలలో కట్టేయాలని తెలిపారు. ఒకవేళ రాత్రి సమయంలో అత్యవసరంగా బయటకు వెళ్లాల్సి వస్తే గుంపుగా, చేతిలో టార్చ్ లైట్లు మరియు కర్రలతో వెళ్లడం మంచిదని హెచ్చరించారు.పులి కదలికలపై నిరంతరం నిఘా ఉంచామని, ప్రజలు అనవసరంగా భయాందోళన చెందకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులు కోరారు. గ్రామీణులు ఎవరికైనా పులి సంచారానికి సంబంధించిన జాడలు గానీ, శబ్దాలు గానీ కనిపిస్తే స్వయంగా దాన్ని తరిమే ప్రయత్నం చేయకుండా వెంటనే అటవీ శాఖ లేదా పోలీసు అధికారులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# పోలీస్ శాఖ ప్రతిష్ఠ గస్తీ విధులు నిర్వహించే సిబ్బంది పనితీరుపైనే ఆధారపడి ఉంటుంది

**వరంగల్ సీపీ ఎన్. శ్వేతా ఐపీఎస్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వార్షిక తనిఖీలో భాగంగా హనుమకొండ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతా ఐపీఎస్.హనుమకొండ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలో భాగంగా కమిషనర్ గురువారం తనిఖీ చేశారు.సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత పూల మొక్కను అందజేసి సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఎస్సై సతీష్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, స్టేషన్ పరిసరాలు, సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను కమిషనర్ గారు క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీసు అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించి “పోలీస్ శాఖ ప్రతిష్ఠ అనేది గస్తీ విధులు నిర్వహించే సిబ్బంది పనితీరుపైనే ఆధారపడి ఉంటుందని. గస్తీ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, ప్రజల భద్రతకు భరోసా కల్పిస్తూ విధులు నిర్వహించినప్పుడే పోలీస్ శాఖపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని. సిబ్బంది సమర్థవంతమైన విధుల నిర్వహణతో పోలీస్ శాఖ ప్రతిష్ఠ మరింత పెరుగుతుందని” అని తెలిపారు. ప్రతి పోలీస్ సిబ్బంది తమకు అప్పగించిన విధులను అంకితభావంతో, క్రమశిక్షణతో నిర్వహించాలని, ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా పనిచేయాలని సీపీ సూచించారు. నిత్యం విదుల్లో బిజీగా ఉండే పోలీసులు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ప్రతిరోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, పోలీసు సిబ్బంది వ్యక్తిగత క్రమశిక్షణతో పాటు ఆర్థిక క్రమశిక్షణకు అలవాటు పడినప్పుడే కుటుంబ భవిష్యత్తు బాగుంటుందని హితవు పలికారు.అనంతరము పోలీస్ స్టేషన్ ఆవరణలో మామిడి మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత, హనుమకొండ ఏసీపీ నరసింహారావు, ఇన్‌స్పెక్టర్ శివకుమార్, ఎస్సై సతీష్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# వర్మీ కంపోస్ట్ తయారీతో సంపద సృష్టి: ఐ. పంగిడిలో అవగాహన కార్యక్రమం

కొవ్వూరు నీలగిరిలార్తా ప్రతినిధి

కొవ్వూరు మండలం ఐ. పంగిడి గ్రామంలోని ‘చెత్త నుండి సంపద తయారీ కేంద్రం’ వద్ద వర్మీ కంపోస్ట్ తయారీ మరియు వ్యర్థాల సమర్థ నిర్వహణపై ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) సి.హెచ్.ఎస్.వి. రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో వ్యర్థాలను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ఆర్థికంగా కూడా లబ్ధి పొందవచ్చని తెలిపారు. గ్రామాల్లోని ప్రతి ఇంటా తడి చెత్తను, పొడి చెత్తను వేర్వేరుగా వేరు చేసే విధానంపై ప్రజలకు సమగ్రంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. తడి చెత్త ద్వారా నాణ్యమైన వర్మీ కంపోస్ట్ (వానపాముల ఎరువు) తయారు చేసి విక్రయించడం ద్వారా గ్రామ పంచాయతీకి, స్వయం సహాయక సంఘాలకు ఆదాయాన్ని పెంచుకోవచ్చని పేర్కొన్నారు. అలాగే సేకరించిన పొడి చెత్తను క్రమం తప్పకుండా ‘స్వచ్ఛ రథం’ వాహనాలకు అందజేసేలా ప్రజల్లో నిరంతరం చైతన్యం తేవాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ప్రజలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ భీమేశ్వరి మాట్లాడుతూ, పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో గ్రీన్ అంబాసిడర్ల పాత్ర ఎంతో కీలకమైనదని కొనియాడారు. గ్రామాలు స్వచ్ఛతలో ముందంజలో ఉండేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ అభివృద్ధి అధికారులు (ఈఓపీఆర్డీలు), పంచాయతీ కార్యదర్శులు, స్వచ్ఛభారత్ సిబ్బంది మరియు గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాల నియంత్రణలో వరంగల్ కమిషనరేట్ ప్రత్యేక చర్యలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సైబర్ నేరాల నియంత్రణ, బాధితులకు సత్వర సహాయం, మోసపోయిన నగదు రికవరీ, నేరస్థుల గుర్తింపు ప్రజల్లో సైబర్ అవగాహన కల్పించడంలో వరంగల్ కమిషనరేట్ పోలీసులు సమర్థవంతమైన చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా సైబర్ నేరాలకు సంబంధించిన నెలవారీ పనితీరు నివేదికలను ఇకపై ప్రతి నెలా మీడియా ద్వారా విడుదల చేయనున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.NCRP 01-01-2026 నుండి 30-09-2026 వరకు, NCRP ద్వారా మొత్తం 3,952 ఫిర్యాదులు అందగా, వాటిలో 1,155 ఫిర్యాదులు పరిష్కరించబడ్డాయి. అదేవిధంగా, 105 కేసులను గుర్తించి, 174 మంది నిందితులను అరెస్టు చేశారు. మిగిలిన ఫిర్యాదులపై తదుపరి చర్యలు కొనసాగుతున్నాయి.NCRP గణాంకాల ప్రకారం, సైబర్ నేరాల కారణంగా బాధితులు సుమారు 20.66 కోట్లు నష్టపోగా అదేవిధంగా 5.23 కోట్లు బాధితులకు తిరిగి అందించబడ్డాయి.Samanvaya ద్వారా పోలీస్ స్టేషన్లకు పంపిన 983 అభ్యర్థనల్లో 866 పూర్తయ్యాయి.GRM ప్రజలు బ్యాంకింగ్ సంబంధిత సమస్యలపై GRM పోర్టల్ ద్వారా మొత్తం 104 ఫిర్యాదులు నమోదు చేయగా, వాటిలో 83 ఫిర్యాదులు పరిష్కరించబడ్డాయి.MRM ప్రజలు బ్యాంకింగ్ సంబంధిత సమస్యలపై MRM ద్వారా మొత్తం 789 అభ్యర్థనలు నమోదు చేయగా, వాటిలో 615 అభ్యర్థనలు పరిష్కరించబడ్డాయి. ఈ ప్రక్రియ ద్వారా 21.44 లక్షలు బాధితులకు తిరిగి అందించబడ్డాయి.ACCUSED PROFILINGసైబర్ నేరస్థుల గుర్తింపు కోసం నిర్వహించిన Accused Profilingలో 116 అభ్యర్థనలను 100% పూర్తి చేశారు.Cyber Crime Awareness Programmes ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన పెంచేందుకు జూన్, జూలై, ఆగస్టు 2026లో మొత్తం 286 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.సెప్టెంబర్ 2026లో వరంగల్ కమిషనరేట్ పరిధిలో NCRP ద్వారా 483 సైబర్ ఫిర్యాదులు అందగా, 95 ఫిర్యాదులు పరిష్కరించబడి 10 FIR\T నమోదు చేయబడ్డాయి. MRM ద్వారా 285 అభ్యర్థనలు అందగా, బాధితుల నగదుకు సంబంధించి మొత్తం 50.87 లక్షలు Restorable Amount గుర్తించగా, 49.56 లక్షలు బాధితులకు పునరుద్ధరించబడ్డాయి. అదేవిధంగా, సైబర్ నేరాలకు పాల్పడిన 34 మంది నిందితులను వరంగల్ పోలీసులు అరెస్ట్ చేశారు.సైబర్ మోసానికి గురైన వెంటనే 1930కు కాల్ చేసి, చీఫ్ఱశీఱఖుశ్రీ జఎఎవతీ జతీఱఅఎవ Reporting Portal ద్వారా ఫిర్యాదు చేయాలని వరంగల్ కమీషనర్



ప్రజలకు విజ్ఞప్తి చేస్తోంది. సత్వర ఫిర్యాదు ద్వారా మోసపోయిన నగదును నిలుపుదల చేసి బాధితులకు తిరిగి అందించే అవకాశం పెరుగుతుంది.“అప్రమత్తంగా ఉండండి -- సైబర్ నేరాల నుంచి సురక్షితంగా ఉండండి.”“»Stay Alert -- Stay Safe Online.” తెలిపారు.

## ఆర్డీవో ఆనందరావు విస్తృత తనిఖీలు: పాఠశాల, 22ఏ భూముల పరిశీలన

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు కొవ్వూరు: కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) కె. ఆనందరావు పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను, అలాగే మండలంలోని పలు గ్రామాల్లోని 22ఏ నిషేధిత భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ముందుగా స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆర్డీవో, తరగతి గదుల్లో జరుగుతున్న బోధనా కార్యక్రమాలను పర్యవేక్షించి, విద్యార్థుల అభ్యసన స్థాయిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని డిజిటల్ లెర్నింగ్ పరికరాలను పరిశీలించి, వాటిని విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చి బోధనలో సమర్థవంతంగా వినియోగించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం పాఠశాల వంటశాలను తనిఖీ చేసి, విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యత, వంటశాల పరిశుభ్రతను పరిశీలించారు. పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు, వంటశాల పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని పాఠశాల సిబ్బందికి సూచించారు.అనంతరం కొవ్వూరు మండలం అరికిరేవుల, వేములూరు గ్రామాలలో ఆర్డీవో పర్యటించి, సెక్షన్ 22ఏ కింద నిషేధిత ఆస్తుల జాబితాలో ఉన్న భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంబంధిత రెవెన్యూ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి, ఆ భూముల ప్రస్తుత పరిస్థితిపై రెవెన్యూ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. 22ఏ నిషేధిత ఆస్తులకు సంబంధించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.





## రాహుల్ గాంధీ అరెస్టు కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి పరాకాష్ట

**మాజీ మంత్రి కొండా సురేఖ.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు రక్షణ, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత కోసం నినాదాలు చేస్తూ నాయకులు, ప్రజాప్రతినిధులు, వరంగల్ చౌరస్తా నుంచి పోచం మైదాన్ జంక్షన్ వరకు మాజీ కార్పొరేటర్లు, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాదయాత్రలో పాల్గొన్నారు.పాదయాత్ర అనంతరం పోచం మైదాన్ జంక్షన్ లో రాణి రుద్రమదేవి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైనదని, ప్రతి ఓటు ప్రజల హక్కుకు ప్రతీక అని అన్నారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని మాజీమంత్రి సురేఖ అన్నారు.ఓటు చోరీ, ఎన్నికల అక్రమాలకు సంబంధించిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్ వ్యవహారశైలిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ఆయన వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని కొండా సురేఖ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని, ఓటు హక్కును కాపాడే వరకు తమ పోరాటం కొనసాగుతుందని సురేఖ స్పష్టం చేశారు.అలాగే కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ అరెస్టు కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి పరాకాష్ట అని నాయకులు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య హక్కుల కోసం ప్రశ్నించే గొంతులను అణచివేయడం సరికాదని, కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు.పరిరక్షణ, ఓటు హక్కు రక్షణ కోసం రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉండేలా ఎన్నికల వ్యవస్థ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా పనిచేయాలని మాజీ మంత్రి సురేఖ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్



మాజీ కార్పొరేటర్లు జారతి రమేష్, కత్తెరసాల వేణుగోపాల్, ఎండి ఫుర్ఖాన్, వాస్కుల బాబు, బసవరాజ్ కుమార్, బాలినే సురేష్, చింతాకుల అనిల్, ఎలగం లీలావతి సత్యనారాయణ, బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్ ,పల్లం పద్మా రవి ,కావేటి కవిత , భోగి సువర్ణ సురేష్ ,బత్తిని వసుంధర, నాగపురి కల్పన, సంజయ్ కాంగ్రెస్ నాయకులు మబ్బు ప్రవీణ్ కురిమిళ్ళ సంపత్, ఇనాయత్ అత్తర్, సిద్ధం రాము, సయ్యద్ వసీం, రేణిగుంట్ల శివ ,చిప్ప వెంకటేశ్వర్లు ,సందెల లాజర్, క్యాతం రవీందర్, బెడద వీరన్న, జన్ను శ్యాంసుందర్, దాసరి రాజేష్, కత్తెరశాల శ్రీధర్, పగడాల సతీష్, బోయిని దూడయ్య, మాజీ భద్రకాళి ధర్మకర్తలు జారతివెంకటేశ్వర్లు, తోగర్ క్రాంతి ,డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కొండా దంపతుల అభిమానులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు.

## పచ్చదనం పెంపుతో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**జిడబ్ల్యుఎంసి కమిషనర్ టీ. వెంకన్న.**

**33వ డివిజన్ వినాయక కాలనీలో సామూహిక మొక్కలు నాటే కార్యక్రమం.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

పచ్చదనం పెంపుతో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిడబ్ల్యుఎంసి కమిషనర్ టీ. వెంకన్న తెలిపారు.గ్రేటర్ వరంగల్ నగరాన్ని పచ్చదనంతో నింపి, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యంగా జీడబ్ల్యూఎంసీ ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో 33వ డివిజన్ వినాయక కాలనీలో గురువారం సామూహిక మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టీ. వెంకన్న పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. పచ్చదనం పెంపు ద్వారా కాలుష్యాన్ని తగ్గించి, స్వచ్ఛమైన గాలిని అందించే ఆరోగ్యకరమైన వాతావరణాన్ని భవిష్యత్ తరాలకు అందించవచ్చని తెలిపారు.నాటిన మొక్కలను క్రమం తప్పకుండా సంరక్షించాలని, వాటికి అవసరమైన నీటిని అందిస్తూ అవి వృక్షాలుగా ఎదిగేలా చూడాలని సూచించారు. నగరంలో పచ్చదనం పెంపునకు ప్రజలు, భాగస్వామ్యం కీలకమని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ఉద్యానవన అధికారి లక్ష్మారెడ్డి, హార్టికల్చర్ అధికారి ప్రశాంత్ కుమార్, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ అధ్యక్షులు కుర్నా వెంకటేశ్వర్లు, కార్యదర్శి బ్రహ్మం, కోశాధికారి సాంబయ్య, ఎన్ వెంకటేశ్వర్లు, సురేష్, మైసయ్య, శ్రీనివాస్, రమేష్, నరేందర్, బిట్టు, పృధ్వి రాజ్ తదితరులు పాల్గొన్నారు.



## మాతా శిశు సంక్షేమానికి, అంగన్వాడీల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే ముప్పిడి





విశాలాంధ్ర- కొవ్వూరు: కొవ్వూరు: అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన పోషకాహారాన్ని అందించడంతో పాటు చిన్నారులకు ప్రాథమిక స్థాయిలో పునాది విద్యను నేర్పడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే ముప్పిడి వేంకటేశ్వరరావు స్పష్టం చేశారు. గురువారం కొవ్వూరు నియోజకవర్గ పరిధిలో కొవ్వూరు పట్టణం నూలు సత్రంలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'పోషణ్ మాసం - 2026' మరియు 'అంగన్‌వాడీ ఉత్సవం' కార్యక్రమాన్ని నిర్వహించారు.అంగన్వాడీ ఉత్సవాల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ వేడుకల్లో భాగంగా 20 మంది గర్భిణీ స్త్రీలకు సంప్రదాయబద్ధంగా సీమంతం వేడుక నిర్వహించి, ఎమ్మెల్యే చేతుల మీదుగా నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. అలాగే 10 మంది చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పోషక ఆహార స్టాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వేంకటేశ్వరరావు మాట్లాడుతూ, ప్రభుత్వం మరియు పార్టీ ఆదేశాల మేరకు ప్రజాప్రతినిధులు, అధికారులు ఏ గ్రామానికి, ఏ కార్యక్రమానికి వెళ్లినప్పటికీ తప్పనిసరిగా ఆ ఊరిలోని ఐసీడీఎస్ అంగన్వాడీ కేంద్రాలను సందర్శించాలని సూచించారు. అక్కడ ఉన్న పిల్లలు, తల్లులు, గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు సక్రమంగా అందుతున్నాయో లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. లబ్ధిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు ఆరా తీసి పై అధికారులకు నివేదికలు పంపాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. “అంగన్వాడీ కేంద్రాల్లోని సిబ్బంది గర్భిణీ స్త్రీల నెలవారీ వైద్య పరీక్షల తేదీలను దృష్టిలో ఉంచుకుని వారిని ఆసుపత్రికి తీసుకెళ్లడంతో పాటు, తల్లి మరియు బిడ్డ క్షేమంగా ఉండేలా తగిన సూచనలు అందించాలి. ఆర్థిక ఇబ్బందుల కారణంగా సీమంతం జరుపుకోలేని పేద, మధ్యతరగతి మహిళలకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలు ఎంతో ఊరటనిస్తాయి. మహిళలు ఈ సేవలను సద్వినియోగం చేసుకుంటూ అన్ని రంగాల్లో ముందుకు సాగాలి” అని ఎమ్మెల్యే ముప్పిడి ఆకాక్షించారు.అనంతరం ఐసీడీఎస్ సీడీపీఓ కే. నాగలక్ష్మి మాట్లాడుతూ, ఎమ్మెల్యే ముప్పిడి వేంకటేశ్వరరావు సూచనలు, నిరంతర పర్యవేక్షణతో నియోజకవర్గంలోని అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ సమర్థవంతంగా అందిస్తున్నామని తెలిపారు. అంగన్వాడీ ఉత్సవాల నిర్వహణ ద్వారా పౌష్టికాహారం మరియు ప్రీ-స్కూల్ విద్య ప్రాధాన్యతపై గ్రామీణ ప్రాంత ప్రజల్లో విశేష అవగాహన కలిగిందన్నారు. ప్రతి గర్భిణీకి సమయానుకూలంగా ఆరోగ్య తనిఖీలు జరిగేలా, చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి కావలసిన సంరక్షణ లభించేలా అంగన్వాడీ సిబ్బంది క్షేత్రస్థాయిలో అంకితభావంతో సేవలందిస్తున్నారని వివరించారు.ఈ కార్యక్రమంలో జనసేన కొవ్వూరు నియోజకవర్గ ఇన్-చార్జ్ టీవీ రామారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని టీడీపీ జిల్లా కార్యదర్శి మరపట్ల కళాధర్ చక్రవర్తి, మండల అధ్యక్షుడు బేతిన నారాయణ, బిజెపి రూరల్ అధ్యక్ష దేగల సునీత పట్టణ అధ్యక్షులు చెరుకూరి సాయి కృష్ణ రాజు నాయకులు వేమగిరి వెంకటరావు, కాపవరం సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు, కళ్లేపల్లి ప్రభాత్, కె.నవ్య బొంత శ్యామ్ రవి ప్రకాష్ సెక్టార్ సూపర్వైజర్లు, అంగన్వాడీ సిబ్బంది మరియు స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 11 నుంచి భద్రకాళి దేవీ శరన్నవరాత్రోత్సవాలు

- 10న హరిద్రా దర్శనం - అంకురార్పణ
- 16న మూలా నక్షత్రం - సరస్వతీ పూజ
- 18న అమ్మవారి జన్మోత్సవం - సద్దుల బతుకమ్మ
- 20న విజయ దశమి (దసరా పండుగ)
- 21న భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఈనెల 11వ తేదీ ఆశ్వయుజ శుద్ధ ప్రతిపద్ ఆదివారం నుంచి 21వ తేదీ ఆశ్వయుజ శుద్ధ దశమి బుధవారం వరకు చరిత్ర ప్రసిద్ధి గాంచిన ఓరుగల్లు భద్రకాళి ఆలయంలో 11 రోజుల పాటు శ్రీదేవీ శరన్నవరాత్ర మహోత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి రామల సునీత, ప్రధానార్చకులు భద్రకాళి శేషు వెల్లడించారు. ఈమేరకు గురువారం ఉత్సవాల కరపత్రాలను ఆలయ అర్చకులతో కలిసి విడుదల చేసిన అనంతరం విలేకరుల సమావేశంలో ఉత్సవ వివరాలను వివరించారు. అక్టోబర్ 10వ తేదీ శనివారం హరిద్రా దర్శనం, అంకురార్పణ, బతుకమ్మ పండుగ ప్రారంభం జరుగుతాయన్నారు. 11వ తేదీ ఆదివారం భేరీ పూజ, దేహరోహణం, కలశ స్థాపన, నవరాత్ర వ్రతారంభం, 16న శుక్రవారం మూలా నక్షత్రం పుస్తక రూపిణీ సరస్వతీ పూజ జరుగుతాయని ఈఓ సునీత తెలిపారు. 18న ఆదివారం మహాష్టమి (దుర్గాష్టమి), భద్రకాళి అమ్మవారి జన్మోత్సవం, సద్దుల బతుకమ్మ పండుగ జరుగుతాయన్నారు. 19వ తేదీ సోమవారం మహా నవమి, 20వ తేదీ మంగళవారం విజయ దశమి (దసరా పండుగ), నవరాత్ర యాగ మహాపూర్ణహుతి, ఆయుధ, వాహన, షమీ పూజలు, రాత్రి 7 గంటలకు శ్రీ భద్రకాళి అమ్మవారి జల క్రీడోత్సవం (తెప్పోత్సవం) జరుగుతుందన్నారు. 21వ తేదీ బుధవారం శ్రీ భద్రకాళి అమ్మవారికి శత ఘటాభిషేకం, సామ్రాజ్య పట్టాభిషేకం, రాత్రి 7 గంటలకు శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణం జరుగుతుందని ఈఓ సునీత, భద్రకాళి శేషు వివరించారు. శ్రీ దేవీ శర నవరాత్రోత్సవాల్లో ప్రతి నిత్యం అమ్మవారు ఒక్కో రూపంలో భక్తులకు దర్శనం ఇస్తారని, ప్రతిరోజూ వాహన సేవలు, హోమాలు, అన్నప్రసాద వితరణ, విశేష పూజలు జరుగుతాయని మహానగరంలోని భక్తులు అమ్మవారిని పెద్ద ఎత్తున దర్శించుకొని పూజల్లో పాల్గొని తరించాలని ఈఓ సునీత, భద్రకాళి శేషు విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో అర్చకులు నాగరాజు శర్మ, దత్తు శర్మ, సుధాకర్ శర్మ, రామ శాస్త్రి, సీనియర్ అసిస్టెంట్ హరినాథ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# అల్పాహారం పథకాన్ని ప్రారంభించిన జిఎం రాధాకృష్ణ







**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి**

: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పౌష్టిక అల్పాహారం కార్యక్రమాన్ని మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని సింగరేణి పాఠశాలలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు అల్పాహారాన్ని వడ్డించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల ఆరోగ్యం, చదువును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ పౌష్టిక అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ప్రభుత్వ సర్వేలో ఖాళీ కడుపుతోనే విద్యార్థులు పాఠశాలకు వస్తున్నారని గుర్తించిన నేపథ్యంలో పాఠశాలలో ఉదయాన్నే పోషకాహారం లభించడం వల్ల పిల్లల్లో ఏకాగ్రత పెరుగుతుందని భావించి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. మన ప్రాంతంలో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ కిచెన్ ప్రారంభోత్సవంలో మన సింగరేణి పాఠశాల విద్యార్థులకు కూడా అల్పాహారాన్ని అందించాలని కోరినట్లు గుర్తుచేసుకున్నారు. నేటి నుంచి సింగరేణి పాఠశాల పిల్లలకు నాణ్యమైన, రుచికరమైన అల్పాహారం అందడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి ఎన్.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కల ఆదేశానుసారం ఈ మోడర్న్ కిచెన్ సెంటర్ నిర్మాణానికి సింగరేణి యాజమాన్యం తమ సామాజిక బాధ్యత సి.ఎస్.ఆర్ కింద రూ. 50 కోట్ల భారీ నిధులను 7, 8 మోడర్న్ కిచెన్ సెంటర్లకు అందించిందని జీఎం వెల్లడించారు. మంచిర్యాల జిల్లాలోని మోడరన్ కిచెన్ సెంటర్ కు 7.5 కోట్లు అందించినట్లు తెలిపారు. అంతర్జాతీయ స్థాయి సాంకేతికతతో, అత్యంత పరిశుభ్రమైన వాతావరణంలో హరే కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ నిపుణులైన వంట బృందం ద్వారా ఈ ఆహారాన్ని సిద్ధం చేస్తున్నారని ప్రశంసించారు. సింగరేణి సంస్థ కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం కాకుండా సీ.ఎస్.ఆర్ నిధుల ద్వారా చుట్టుపక్కల ప్రాంతాల్లో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఈ నిధులను కేటాయించడం ఎంతో తృప్తినిచ్చిందని పేర్కొన్నారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని, ఆరోగ్యంగా ఉంటూ చదువుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పాఠశాలలో కూరగాయల మొక్కలు, పండ్ల మొక్కల సాగును పరిశీలించి ఫారెస్ట్ అధికారి నవీన్, సివిల్ అధికారి మదీనా భాష లకు మొక్కల రక్షణ కోసం మెష్ వేయాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ సిహెచ్. అశోక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.పురుషోత్తం, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బంగారు పతకం సాధించిన మద్దెల ప్రశాంత్..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మందమర్రి పట్టణానికి చెందిన మద్దెల ప్రశాంత్ గవర్నర్ చేతుల మీదుగా బంగారు పతకాన్ని అందుకున్నారు. పట్టణంలోని విద్యానగర్ రాజన్నల వాడకు చెందిన మద్దెల విజయలక్ష్మి, నాగయ్య యాదవ్ దంపతుల కుమారుడు మద్దెల ప్రశాంత్. బుధవారం హైదరాబాద్ లో జరిగిన డా.బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 27వ స్నాతకోత్సవంలో బంగారు పతకాన్ని గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ బ్యాచిలర్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ (బి.ఎల్.ఐ.ఎస్.సి) కోర్సులోని అన్ని సబ్జెక్టులను ఒకేసారి పూర్తి చేసి, ప్రథమ శ్రేణిలో అత్యధిక మార్కులు సాధించినందుకు ఈ బంగారు పతకం లభించిందని అన్నారు. ప్రస్తుతం ఆయన కేంద్ర ప్రభుత్వ శాఖలో గెజిటెడ్ అధికారి హోదాలో ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన ప్రశాంత్, కుటుంబ పరిస్థితులను అధిగమిస్తూ విద్యపై దృష్టి సారించారు. వృత్తిపరమైన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూనే ఉన్నత విద్యలో ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులకు గర్వకారణంగా ఉందని అన్నారు. విద్యపై ఆసక్తి, కష్టపడే తత్వం, వృత్తిపరమైన బాధ్యతలతో పాటు ఉన్నత విద్యను కొనసాగిస్తూ సాధించిన ఈ విజయం యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచాడని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ప్రశాంత్ భవిష్యత్తులో విద్య, వృత్తి రంగాల్లో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు ఆకాంక్షించారు.



# దేశానికి ఆదర్శం బ్రేక్ ఫాస్ట్ పథకం - మంత్రి వివేకానంద..





**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం సి.ఎం. బ్రేక్ ఫాస్ట్ పథకం అమలు చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మందమర్రి పట్టణంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య, మండల తహసీల్దార్ సతీష్ కుమార్ శర్మ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్ లతో కలిసి సి.ఎం. బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించి విద్యార్థులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి వివేకానంద మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సి.ఎం. బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని అమలు చేసిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించి, వారి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతో పాటు చదువుపై మరింత శ్రద్ధ చూపేలా ప్రోత్సహించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయవచ్చని అన్నారు. ఈ పథకం రాష్ట్రంలో ఇరవై లక్షల మంది విద్యార్థుల ఆకలి తీర్చుతుందని అన్నారు. అధునాతన సౌకర్యాలతో హరే కృష్ణ బృందం వారు ప్రతి రోజు ఉదయం నాలుగు గంటల నుంచి అల్పాహారం తయారు చేసే పనిలో ఉంటారని అన్నారు. విద్యార్థులకు అల్పాహారం తోపాటు వంద ఎంఎల్ పాలు కూడా ఇస్తున్నట్లు ఈ పథకం దేశానికి ఆదర్శం అన్నారు. విద్యార్థులు పట్టుదల, ఏకాగ్రత, క్రమశిక్షణతో చదువుకుంటే ఎంచుకున్న లక్ష్యాలను తప్పకుండా సాధించగలరని తెలిపారు. విద్యార్థులకు చిన్నతనం నుండి క్రమశిక్షణ అలవాటు చేయాలని, తద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలిచేందుకు దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థుల అభ్యున్నతికి, ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అధికారం కోసం ఓట్ల తొలగింపు - మంత్రి వివేక్..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి**

: సర్ పేరుతో ఓట్ల తొలగింపుతో బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యం ఖూనీ చేస్తుందని కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. ఓట్ల తొలగింపుకు వ్యతిరేకంగా మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో జాతీయ రహదారి వద్ద పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వివేకానంద మాట్లాడుతూ ఓట్ల తొలగింపులో జరిగిన అవకతవకలకు బాధ్యత వహిస్తూ చీఫ్ ఎలక్షన్ కమిషన్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గాంధీల కుటుంబం త్యాగాల కుటుంబం అన్నారు. ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, ప్రజల ఓటు హక్కును దెబ్బతీసే బీజేపీ ప్రభుత్వ చర్యలను సహించేది లేదని అన్నారు. బిజెపి ప్రభుత్వం దేశంలో అన్ని వ్యవస్థలను ఖూనీ చేస్తుందని ఆరోపణలు చేశారు. మహారాష్ట్ర, బెంగాల్ రాష్ట్రాలలో జరిగిన ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఓట్లు తొలగింపు చేశారని ఇప్పుడు దేశంలో 14కోట్ల ఓట్లు తొలగింపు చేశారని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఎన్నికల హామీ ప్రకారం ముదిరాజులను బీసీ-డీ నుండి బీసీ-ఏ కు మార్చాలి : కొరివి నరసింహులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి, బీబీపేట మండలంలో ఇచ్చిన హామీ ప్రకారం ముదిరాజులను బీసీ-డినుండి బీసీ-ఏ లోకి మార్చాలని ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొరివి నరసింహులు డిమాండ్ చేశారు.ఆయన విడుదల చేసిన ప్రెస్ నోట్ లో మాట్లాడుతూ తెలంగాణలో 55 శాతం జనాభా ఉన్న ముదిరాజులకు ఇచ్చిన హామీని ఇప్పటివరకు ప్రభుత్వం నెరవేర్చకపోవడం బాధాకరమని అన్నారు. జనాభా ప్రకారం తమకు రావాల్సిన పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రభుత్వం ముందు ఉంచుతున్న ప్రధాన డిమాండ్లు:**

1. దీజ-ఊ నుండి దీజ-ూ కు మార్పు: వెంటనే జీవో విడుదల చేయాలి. 2. ముదిరాజ్ బంధు ఌ పెన్షన్: ప్రతి ముదిరాజ్ కుటుంబానికి ప్రతి నెల పెన్షన్, ముదిరాజ్ బంధు అమలు చేయాలి. 3. ప్రమాద బీమా: చేపలు పట్టేటప్పుడు, చింతకాయలు, మామిడి, జామ పండ్లు తెంపేటప్పుడు, చెట్లు ఎక్కేటప్పుడు, పొలాల్లో పనులు చేసేటప్పుడు షార్ట్ సర్క్యూట్ లేదా ఏ ప్రమాదంతో చనిపోయినా, సాధారణ మరణం అయినా రూ. 10 లక్షల నుండి 15 లక్షల వరకు ప్రమాద బీమా కల్పించాలి. 4. మూడెకరాల భూమి: ప్రతి ముదిరాజ్ కుటుంబానికి 3 ఎకరాల భూమి కేటాయించాలి. అందులో మామిడి, జామ, సీతాఫలం వంటి పండ్ల తోటలు, కూరగాయల సాగు చేసుకుంటామని తెలిపారు. 5. ముదిరాజ్ భవనాలు: ప్రతి మండలంలో ముదిరాజ్ భవనం, ప్రతి గ్రామంలో చిన్న భవనం న్మించాలి. ఆ భవనాల్లో గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు సమస్యలు, ప్రభుత్వ పథకాలపై చర్చించుకుంటామన్నారు. 6. రాజకీయ ప్రాధాన్యత: రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీటీసీ, జడ్పీటీసీ టికెట్లలో ముదిరాజులకు పెద్దపీట వేయాలి. ఈ డిమాండ్లను నెరవేర్చకపోతే రాష్ట్ర పిలుపు మేరకు వచ్చే ఎన్నికల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని, ఏ పార్టీ తమకు హామీలు ఇస్తే ఆ పార్టీకే మద్దతు ఇస్తామని హెచ్చరించారు. టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ ఏ పార్టీ అయినా ముదిరాజుల గురించి ముందుగా ఆలోచించాలని కోరారు.



# కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో నాన్ వెజ్ వ్యర్థాల సేకరణకు మున్సిపల్ అధికారుల టెండర్లు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో నాన్ వెజ్ వ్యర్థాల సేకరణకు మున్సిపల్ అధికారులు టెండర్లను ఆహ్వానించారు. వివిధ ప్రాంతాల నుంచి 9 సంస్థలు దరఖాస్తు చేయగా, గురువారం మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, టెండర్ నిర్వాహకుల సమక్షంలో టెండర్లను ఓపెన్ చేశారు. 9సంస్థల్లో ఇద్దరు ప్రతినిధులు గైర్హాజరయ్యారు. కనకదుర్గ ఎంటర్ ప్రైజెస్ డిడి సమర్పించకపోవడంతో వారి టెండర్ ను రిజెక్ట్ చేశారు. మిగిలిన 8 సంస్థల టెండర్లను ఓపెన్ చేశారు. అత్యధిక హైదరాబాద్ కు చెందిన షా ఎంటర్ ప్రైజెస్ 2 లక్షల 34 వేల రూపాయలు వేయడంతో వారికి టెండర్ దక్కింది. ఇతర సంస్థలలో మైనే ఫుడ్ అండ్ సీడ్స్ లక్ష 85 వేలు, ఆజాల్ ట్రేడర్స్ లక్ష 65 వేల రూపాయలు, మహబూబా ఎంటర్ ప్రైజెస్ లక్ష 80 వేలు, తాజ్ ఎంటర్ ప్రైజెస్ లక్ష 72 వేలు, ఎస్ కేపీ ట్రేడర్స్ లక్ష 55 వేలు, మనం ఎంటర్ ప్రైజెస్ 1లక్ష 80 వేలు టెండర్ దాఖలు వేశారు. ఈ సందర్భంగా కమిషనర్ పర్వతాలు మాట్లాడుతూ టెండర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించామని, మున్సిపల్ నిబంధనలకు అనుగుణంగా చికెన్, మటన్, ఫిష్ వ్యర్థాలను సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ హన్మంత్ రావు, టీపీఓ వినీత్ పాల్గొన్నారు.





# తల సేమియా వ్యాధి చిన్నారుల ప్రాణాలను కాపాడుదాం

15 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు డాక్టర్ బాలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల సేమియా వ్యాధి గురించిన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది చిన్నారులు తల సేమియా వ్యాధితో బాధపడుతున్నారని ఆ చిన్నారుల ప్రాణాలను కాపాడాలంటే ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం వారి జీవితాంతం అవసరం ఉంటుందని వారికి కావలసిన రక్తాన్ని అందజేయడానికి రక్తదాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. రక్త కొరత వలన చిన్నారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారి ప్రాణాలను కాపాడడం కోసం రాష్ట్రవ్యాప్తంగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తామన్నారు. 6 వేల యూనిట్లకు పైగా రక్తాన్ని ఇప్పటివరకు తల సేమియా వ్యాధి చిన్నారులకు అందజేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శంకర్, అధ్యాపకులు వసంత్,గంగాధర్, శ్రీనివాస్,వినోద్, గంగారం,అనిల్,సరిత లు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా సమాచార హక్కు చట్టం-2005, 21వ వార్షిక వారోత్సవాలు

## రాష్ట్ర డైరెక్టర్ ఎం. ఏ. సలీం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని సెట్విన్ టెక్నికల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, యువజన వ్యవహారాల శాఖ తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో సెట్విన్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ మొహమ్మద్ మోయిస్ అధ్యక్షతన సమాచార హక్కు చట్టం 2005 యొక్క 21వ వార్షిక వారోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఏం. ఏ.సలీం ముఖ్యఅతిథిగా పాల్గొని, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం- 2005, 12 అక్టోబర్ 2005న, భారత పార్లమెంట్లో చట్టం అమలైంది. నేటికీ దాదాపు 21 సంవత్సరాలు పూర్తి చేసుకున సందర్భముగా 21వ వార్షిక వారోత్సవాలను నిర్వహించడం జరగడం చాలా గర్వంగా ఉందని అన్నారు. ఈ చట్టం పేద ప్రజలకు ఒక "వజ్రాయుధం లాంటిదని" అన్నారు. పౌరులు దేశంలో తమకు కావలసిన సమాచారాన్ని సమాచార హక్కు చట్టం - 2005 ద్వారా గ్రామపంచాయతీ నుండి పార్లమెంట్ వరకు సమాచారాన్ని తెలుసుకునేందుకు సమాచార హక్కు చట్టం మనకు కల్పించిందని, అలాగే ప్రతి భారత పౌరుడు ఈ చట్టం ద్వారా వారికి కావలసిన సమాచారాన్ని సంబంధిత ప్రభుత్వ కార్యాలయం నుండి పొందవచ్చునని తెలియజేస్తూ, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం- 2005 బోర్డులు ఉంటాయని పౌరులు కోరిన సమాచారాన్ని సంబంధిత అధికారులు 30 రోజులు గడువు లోపల




ఇవ్వాల్సి ఉంటుంది అని అన్నారు. అలాగే ఒకవేళ సమాచారాన్ని ఇవ్వని అధికారులపై సెక్షన్ 18(1) ప్రకారంగా రాష్ట్ర సమాచార కమిషన్కు ఫిర్యాదు చేసినచో ప్రతిరోజు 250/-రూపాయలు చొప్పున 25000/-వేల వరకు జరిమానా విధించే అధికారం రాష్ట్ర సమాచార కమిషన్కు ఉంటుందని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా న్యాయ సలహాదారులు ఇక శ్రీనివాసరావు,జిల్లా సలహాదారులు షేక్ మదర్ భాష, జిల్లా కార్యదర్శి బాసం శ్రీనివాస్,కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ మోయిస్ విద్యార్థినిలు పాల్గొన్నారు. చట్టాలు అన్ని విద్యాసంస్థల్లో విద్యార్థులకు నేర్పించాలని ఈక శ్రీనివాసరావు తెలియజేశారు.

# బిచ్కుంద మున్సిపాలిటీలో నూతన బార్ ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



బిచ్కుంద ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మున్సిపాలిటీలో నూతనంగా బార్ ఏర్పాటు చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఆబ్కారీ అధికారి బి. ముకుంద రెడ్డి తెలిపారు. నూతన బార్ ఏర్పాటుకు సంబంధించి జిల్లా ఆబ్కారీ కార్యాలయంలో ఇప్పటివరకు 13 దరఖాస్తులు అందినట్లు ఆయన తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన వారు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులు ఫారం-1 ద్వారా రూ.1 లక్షను డిమాండ్ డ్రాఫ్ట్ లేదా చలాన్ రూపంలో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు మూడు పాస్పోర్ట్ సైజు ఫొటోలు, ఆధార్ కార్డు, పాన్ కార్డు జిరాక్స్ ప్రతులను జత చేయాలని సూచించారు. దరఖాస్తులను అక్టోబర్ 12వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జిల్లా ఆబ్కారీ కార్యాలయంలోని కార్యాలయ పనివేళల్లో సమర్పించవచ్చని తెలిపారు. ఎంపికైన బార్కు సంబంధించి సంవత్సరానికి రూ.30 లక్షల ఎక్సైజ్ పన్నును ప్రభుత్వానికి నిబంధనల ప్రకారం విడతల వారీగా చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. బార్ కేటాయింపు ప్రక్రియను అక్టోబర్ 16వ తేదీన ఉదయం 11.00 గంటలకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా పద్ధతిలో పారదర్శకంగా నిర్వహించనున్నట్లు జిల్లా ఆబ్కారీ అధికారి తెలిపారు.

అర్హత, ఆసక్తి కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని ఆయన కోరారు.

# వయోవృద్ధులకు ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహణ





## కంటి ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

27వ ప్రపంచ దృష్టి దినోత్సవం--2026 సందర్భంగా గురువారం కామారెడ్డి ప్రభుత్వ వృద్ధాశ్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నేత్ర పరీక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వృద్ధాశ్రమాన్ని పరిశీలించిన కలెక్టర్, ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో వృద్ధాశ్రమంలోని వయోవృద్ధులకు ఆటో రిఫ్రాక్టోమీటర్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహించారు. కంటిశుక్లం గుర్తింపుతో పాటు దృష్టి లోపాలను నిర్ధారించేందుకు రిఫ్రాక్షన్ పరీక్షలు చేపట్టారు. కంటిశుక్లం ఉన్నవారిని గుర్తించి, ఉచిత కంటిశుక్లం శస్త్రచికిత్స కార్యక్రమం కింద ఐఓఎల్ శస్త్రచికిత్స కోసం బోధన్లోని లయన్స్ ఐ హాస్పిటల్కు తరలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, వయోవృద్ధుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యంగా వయస్సు పెరిగే కొద్దీ కంటి సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున, ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా నేత్ర పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కంటిశుక్లం వంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స పొందితే దృష్టిని మెరుగుపరుచుకోవచ్చన్నారు. వయోవృద్ధులకు అవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వెంకట్, జిల్లా సంక్షేమ అధికారి వెంకటేష్, వృద్ధాశ్రమ సిబ్బంది, వైద్యాధికారి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారిగా సాయ గౌడ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఉపాధ్యాయ వృత్తి నుంచి మండల అభివృద్ధి అధికారిక విధులు నిర్వహించి, కామారెడ్డి జిల్లా పరిషత్ సీఈఓ గా, నిజామాబాద్ డిఆర్డిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్గా విధులు నిర్వహించి, ప్రస్తుతం నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన సాయ గౌడ్. కామారెడ్డి జిల్లా కొత్త బాది స్వగ్రామం చెందిన నిరుపేద కుటుంబం. తండ్రి గీత కార్మికుడు, తల్లి గృహిణి. సాయ గౌడ్, తండ్రికి కల్లు వ్యాపారంలో సహకరిస్తూ, మరొకవైపు ఉన్నత చదువులు చదువుతూ ఏ విధంగా అయినా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని లక్ష్యం పెట్టుకుని ఆ దిశగా అడుగులు వేశాడు సాయ గౌడ్. డీఎస్సీలో ఉపాధ్యాయ వృత్తి సాధించి సింగీతం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తి నిర్వహిస్తూ మరో పక్క ఉన్నత చదువుల కోసం కష్టపడి ఎంపీడీవో ఉద్యోగం సాధించారు. మొట్టమొదటిసారిగా కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలో ఎంపీడీవోగా విధులు విధులు నిర్వహించారు, బీర్కూర్, గాంధారి మండలాల్లో మండల అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహిస్తూ ఉత్తమ మండల అభివృద్ధి అధికారిక అవార్డు అందుకున్నారు. ఆ తర్వాత పదోన్నతి పై కామారెడ్డి జిల్లా పరిషత్ సీఈఓ గా బాధ్యతలు స్వీకరించారు. మూడేళ్ల పాటు జిల్లా పరిషత్ సీఈఓ గా విధులు నిర్వహించి, నిజామాబాద్ డిఆర్డిఏ ప్రాజెక్ట్ అధికారిగా వెళ్లారు. ప్రస్తుతం నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. సాయ గౌడ్ తపన, పడిన కష్టం, ఆయన ఎంచుకున్న లక్ష్యం కు చేరుకున్నారు. పనుల నిమిత్తం తన కార్యాలయనికి వచ్చే ప్రజలతో ఎంతో ప్రేమతో మాట్లాడుతూ వారి పనులను చక చక చేసి పెడుతూ ప్రజల్లో గుండెల్లో మంచి అధికారిగా నిలిచిపోయారు. ఉపాధ్యాయ వృత్తి నుంచి తన ప్రయాణం సాగించి చివరికి జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టడం ఎంతో గర్వకారణం... ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని మనమందరం ఆశిద్దాం



# క్షయ వ్యాధి నిర్మూలనకు సమష్టిగా కృషి చేయాలి





## 2030 నాటికి టీబీ రహిత భారత్ సాధనే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

క్షయ వ్యాధి నిర్మూలనకు అధికారులు, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సమష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. 2030 నాటికి దేశాన్ని క్షయ వ్యాధి రహితంగా మార్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన పేర్కొన్నారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.వెంకట్, ఎన్సీసీ కమాండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, టీబీ ముక్త్ భారత్ అభియాన్లో భాగంగా జోష్ బృందాలను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వార్డు, మండల స్థాయిలో ఆరోగ్య బృందాలను ఏర్పాటు చేసి ప్రజలకు క్షయ వ్యాధిపై అవగాహన కల్పించడంతో పాటు టీ బి అనుమానితులకు వైద్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కామారెడ్డి జిల్లాలో ఇప్పటికే 7 టీబీ ముక్త్ గ్రామ పంచాయతీలను గుర్తించినట్లు తెలిపారు. క్షయ వ్యాధి బ్యాక్టీరియా ద్వారా వ్యాప్తి చెందే అంటువ్యాధి అని, దగ్గు, తుమ్ముల ద్వారా ఇతరులకు సోకే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సాయంత్రం వేళల్లో జ్వరం, ఆకలి తగ్గడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని వైద్యులను సంప్రదించాలని తెలిపారు. మధుమేహం, రక్తపోటు ఉన్నవారు, పొగతాగే అలవాటు ఉన్నవారు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో నిర్వహించే వైద్య శిబిరాల వివరాలను ముందుగానే ప్రజలకు తెలియజేసి, అనుమానితులు పరీక్షలు చేయించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం 832 టీబీ కేసులు ఉన్నాయని, టీబీ రోగులకు ప్రతి నెలా వైద్య సిబ్బంది వారి ఇళ్లకు వెళ్లి మందులు అందించడంతో పాటు అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. నిక్షయ్ పోషణ యోజన ద్వారా టీబీ రోగులకు చికిత్స పూర్తయ్యే వరకు 6000 పోషణ భత్యం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. నిక్షయ్ మిత్ర కార్యక్రమం ద్వారా టీబీ రోగులను దత్తత తీసుకుని వారికి అవసరమైన పోషకాహారం అందించాలని కలెక్టర్ సూచించారు. వైద్యుల సూచన మేరకు మందులను నిర్దేశిత కాలం పాటు క్రమం తప్పకుండా వినియోగిస్తే క్షయ వ్యాధిని పూర్తిగా నయం చేసుకోవచ్చని తెలిపారు. టీబీ రోగులను దూరంగా ఉంచకుండా వారికి మానసిక ధైర్యం, అవసరమైన సహకారం అందించాలని సూచించారు. మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతర సిబ్బంది ఒక్కొక్కరు ఒక టీబీ రోగిని దత్తత తీసుకుని వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కోరారు. గ్రామస్థాయిలో సర్పంచులు, పంచాయతీ అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు సమన్వయంతో పనిచేసి క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని తెలిపారు. టీబీ నిర్మూలనపై విస్తృత ప్రచారం నిర్వహించేందుకు మీడియా సహకారం తీసుకోవాలని సూచించారు. టీబీకి



సంబంధించిన సంప్రదించవచ్చని తెలిపారు. అనంతరం టీబీ ముక్త్ భారత్ అభియాన్ను విజయవంతం చేసి, క్షయ వ్యాధి నిర్మూలనకు తమ వంతు కృషి చేస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఎన్సీసీ, మై భారత్ క్యాడెట్లు, వైద్య సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సేవ్ డెమోక్రసీ నినాదంతో నిర్వహించిన చలో లోక్ భవన్ కార్యక్రమంలో గడ్డం ఇందుప్రియ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త: హైదరాబాద్:**

కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి ఇచ్చిన పిలుపు మేరకు హైదరాబాద్లో "సేవ్ డెమోక్రసీ" నినాదంతో చలో లోక్ భవన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నెక్లెస్ రోడ్లోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి లోక్ భవన్ వరకు నిర్వహించిన భారీ నిరసన ర్యాలీలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య పరిరక్షణ, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన అవసరాన్ని నాయకులు, కార్యకర్తలు నినదించారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని గడ్డం ఇందుప్రియ పేర్కొన్నారు. నిరసన కార్యక్రమం సందర్భంగా పోలీసులు పలువురు నాయకులు, కార్యకర్తలను అదుపులోకి తీసుకుని పంజాగుట్ట పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ క్రమంలో రాష్ట్ర మంత్రులతో పాటు గడ్డం ఇందుప్రియ ని కూడా పోలీసులు పంజాగుట్ట పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు మహమ్మద్ సలీం, మహమ్మద్ జమీల్ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.